నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
బుధవారం 26 ఫిబ్రవరి 2025 13 పేజీలు



# దారులన్నీ వేములాడ వైపే..

- అంగరంగ వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు - రాజన్న క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం
- జనజాతర మారిన వేములవాడ - స్వామి వారికి ప్రత్యేక పూజలు
- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం

2లో

**సూర్య వేములవాడ:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ జనజాతరగా మారింది. మంగళవారం దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీరాజరాజేశ్వరస్వామివారి సన్నిధిలో భక్తులతో పోటెత్తింది. ఆలయ పరిసరాలు, గుడిచెరువు, జాతరగ్రౌండ్ రెండ్రోజులుగా భక్తుల బసతో నిండిపోయింది. ఆధ్మాత్మిక పట్టణమైన వేములవాడలో నిర్వహించిన జాతరకు లక్షలాదిగా భక్తులు తరలి వచ్చారు. పట్టణంలోని ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయలు భక్తుల కొనుగోళ్లతో సందడిగా మారింది.

## మాది ఇండియా టీం....
# కాంగ్రెస్‌ది పాకిస్తాన్ టీం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



- 27న జరిగే మ్యాచ్‌లోనూ కాంగ్రెస్ టీంను చిత్తుగా ఓడిస్తాం 2లో
- ముస్లింని.. బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటాం?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

## బండి సంజయ్ క్రికెట్‌ను రాజకీయాలతో
# ముడి పెట్టడం సిగ్గు చేటు

2లో



సూర్య కరీంనగర్ ప్రతినిధి

- ప్రతి ఎన్నికల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడం అలవాటు అయింది
- బండి సంజయ్ కి ఓటు వేసిన వాళ్ళు బాధ పడుతున్నారు
- పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలి
- పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

బహుజనుల వాదం బతకాలంటే
మీ BC బిడ్డను..
మీరే ... గెలిపించుకోవాలి



ఆదిలాబాద్-కరీంనగర్-నిజామాబాద్-మెదక్
పట్టభద్రుల MLC ఎన్నికల
బ్యాలెట్ నమూనా

| క్రస | అభ్యర్థి పేరు | అభ్యర్థి ఫోటో | ప్రాధాన్యత ఓటు |
|---|---|---|---|
| 1 | | | |
| 2 | | | |
| 3 | ప్రసన్న హరికృష్ణ Prasanna Harikrishna |  | 1 |
| 4 | | | |
| 5 | | | |

చేతులెత్తి మొక్కుతున్న
ఆశీర్వదించండి..
మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ గ్రాడ్యుయేట్ MLC అభ్యర్థిగా
ప్రసన్న హరికృష్ణ గారికి
మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

# దారులన్నీ ఎములాడ వైపే..



**సూర్య వేములవాడ:**

**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ జనజాతరగా మారింది. మంగళవారం దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీరాజరాజేశ్వరస్వామివారి సన్నిధిలో భక్తులతో పోటెత్తింది. ఆలయ పరిసరాలు, గుడిచెరువు, జాతరగ్రౌండ్ రెండ్రోజులుగా భక్తుల బసతో నిండిపోయింది. ఆధ్మాత్మిక పట్టణమైన వేములవాడలో నిర్వహించిన జాతరకు లక్షలాదిగా భక్తులు తరలి వచ్చారు. పట్టణంలోని ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయలు భక్తుల కొనుగోళ్లతో సందడిగా మారింది.**

జాతరకు వచ్చిన భక్తులు జాత్రాగ్రౌండ్, పట్టణవీధుల్లో కలియ తిరిగుతూ ఆధ్యాత్మికతలో మునిగి తేలారు. పట్టణంలోని ఎలాంటి వాహనాలను అనుమతించకుండా. ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతర సందర్భంగా రాజన్నను దర్శించుకున్న భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు సేవ చేసుకున్నారు. వాసవి సేవ సమితి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అన్నదానం నిర్వహించారు. పలు స్వచ్ఛందసంస్థలు, కంపెనీలు భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, నీళ్లప్యాకెట్లు అందించారు. పలువురు భక్తులు ఉచితంగా అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని సేవ చేశారు..

**రాజన్నకు పట్టువస్త్రాల సమర్పణ**

శ్రీ రాజరాజేశ్వరస్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ సంక్షేమ, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి, స్వామివారి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం వారికి అద్దాల మండపంలో ఆశీర్వాచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున ఆలయ బృందం అర్చకులచేత స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వారికి రాజన్న ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

**జనసంద్రమైన ఎములాడ...**

రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీస్ గడ్, ఒడిశా తదితర ప్రాంతాల నుంచి మహాశివరాత్రి జాతర వేడుకల్లో పాల్గొనేందుకు  భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, మెదక్ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వేములవాడకు చేరుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు రావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి ఆరుగంటల సమయం పట్టింది. కోడె మొక్కులు చెల్లించుకునే భక్తులు గుడి చెరువు ప్రాంగణం నుంచి క్యూలైన్లలో బారులు తీరారు. స్థానికులకు అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారు జామున 3:30 గంటల వరకు దర్శనానికి అనుమతించారు. అనంతరం ఉదయం ఆరుగంటల వరకు ఆలయశుద్ధి, మంగళవాయిద్యాలు, సుప్రభాతం, ప్రాతఃకాలపూజ, అనువంశిక అర్చకులు దర్శించుకున్నారు. దీంతో గత రాత్రి నుంచి కోడెమొక్కుల క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆలయంలోనే ఉండి నిరంతరం భక్తుల దర్శనాలు, వసతుల కల్పనపై పర్యవేక్షించారు. అసౌకర్యాలపై ఎప్పటికప్పుడు అధికారులను ఆరాతీస్తూ, వారికి మార్గనిర్దేశనం చేశారు. రాజన్న ఆలయ







అనుబంధ దేవాలయాలైన బద్దిపోచమ్మ, శ్రీభీమేశ్వరాలయాలతో పాటు నగరేశ్వర, కేదారేశ్వరాలయాల్లో భక్తులరద్దీ నెలకొంది. రాజన్న ఆలయంలో దర్శించుకున్న భక్తులు బద్దిపోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించుకుని పూజలు నిర్వహించారు. అనుబంధ దేవాలయాల్లో ఆలయ యాంత్రాంగం సౌఖర్యాలను కల్పించారు.

**కోలాహలంగా పట్టణ వీధులు**

రాజన్న సన్నిధిలో మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణం జనసంద్రంగా మారింది. పట్టణానికి పలు ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరళివచ్చారు. కోరుట్ల బస్టాండ్ నుంచి ప్రధానదారితో పాటు ప్రధానబస్టాండ్ నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి రావడంతో పట్టణంలోని వీధులన్నీ సంద్రంగా మారాయి. జాత్రాగ్రౌండ్, గుడిచెరువు, జగిత్యాల బస్టాండ్ ప్రాంతాల్లో భక్తులు పోటెత్తారు. జిల్లా అధికారులు వ్యాపారులు అధికధరలు వసూళ్లు చేయకుండా హెచ్చరికలు జారీ చేశారు. పట్టణంలో ట్రాఫిక్ జాము కాకుండా పోలీసులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇచ్చారు.

**మహాశివరాత్రి ప్రత్యేక పూజలు**

25 మంగళవారము ఉ? 5-00 గం? లకు శ్రీ లక్ష్మి గణపతిపూజ, ప్రాతఃకాల పూజ నిర్వహించారు. రా? 9-00 గం౦ఎలకు నిశీపూజ అనంతరము భక్తుల సౌకర్యార్థము లఘు దర్శనము,  కోడెమొక్కుబడి నిర్వహించారు.  బుధవారము మహాశివరాత్రి పర్వదినము రోజున భక్తులకు స్వామి వారి లఘు దర్శనము, రా? 11-00 గం?ల నుండి ఉదయం? 1-30 ని౦ఎల వరకు పురజనులకు సర్వదర్శనం, 01-30 ని?ల నుండి 2-30 ని౦ఎల వరకు దాతలు, స్థానిక అధికారులకు దర్శనం, 03-30 ని?ల నుండి 3-40 గం౦ఎల వరకు ఆలయ శుద్ధి-మంగళవాయిద్యాలు, ఉదయం 03-40 ని?ల నుండి 4-20 ని? ల వరకు వరకు సుప్రభాతం, ఉ?గం? 04-30 ని? ల నుండి ఉ? 6-00 గం?ల వరకు ప్రాతఃకాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనము, సా?గం౦ఎ 06-05 ని౦ఎలకు శ్రీ స్వామివారి కళ్యాణమండపంలో మహాలింగార్చన,11-35 ని?లకు : లింగోద్భవ కాలమందు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించనున్నారు.

## మాది ఇండియా టీం.... కాంగ్రెస్‌ది పాకిస్తాన్ టీం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మొన్న జరిగిన ఇండియా పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్ లో ఇండియా గెలిచింది. బీజేపీది ఇండియా జట్టు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్‌ది పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్‌లోనూ గెలుపు బీజేపీదే. పాకిస్తాన్‌ను చిత్తు చేసి తీరుతాం" అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. తెలంగాణ సహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతో తెలంగాణలో ఇండియా టీం, పాకిస్తాన్ టీం మధ్య మ్యాచ్ జరగబోతోంది. ఇండియా గెలవాలనుకుంటే బీజేపీకి ఓటేయండి. పాకిస్తాన్ గెలవాల నుకుంటే కాంగ్రెస్ కు ఓటేయండి. బీజేపీ గెలిస్తే పట్టభద్రుల, టీచర్ల ఆకాంక్షలను నెరవేరుస్తాం అని అన్నారు.కుల గణనకు మేం వ్యతిరేకం కానేకాదు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నాం. తెలంగాణలోనూ ఎప్పటి నుండో దూదేకుల కులాలకు ఎప్పటి నుండో రిజర్వేషన్లు అమలు... మేం ఏనాడూ అభ్యంతర పెట్టలేదు. కానీ 12.5 శాతం జనాభా ఉన్న ముస్లిం జనాభాలో 8.8 శాతం మందిని బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటాం?. నూటికి 88 మందికిపైగా ముస్లింలను బీసీల్లో కలిపి నిజమైన బీసీల పొట్టకొడతారా?. ముస్లింలందరినీ బీసీల్లో చేర్చి బిల్లు పంపితే ఎందుకు ఆమోదించాలి? 60 లక్షల మంది బీసీల జనాభా ఎట్లా తగ్గిందో సమాధానం చెప్పాలి. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 56 శాతం జనాభా ఉందని నాటి మంత్రులు కేటీఆర్, హరీష్ అసెంబ్లీలో చెబితే ఎందుకు అభ్యంతరం చెప్పలేదు? అని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణ జరిపించాలని కోరితే ప్రభుత్వం ఒప్పుకోని విషయం నిజం కాదా?. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారు. మీరు వాళ్లను అరెస్ట్ చేయకుండా పారిపోయేలా చేసిందే కాంగ్రెస్ అని అన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే సాహసం కూడా చేయలేని అసమర్థులు మీరు. ఫాంహౌజ్ డ్రగ్స్ లో కేటీఆర్ ఉన్నాడని చెప్పింది రేవంత్ రెడ్డే కదా?. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక ఇచ్చి 3 నెలలైనా ఇంతవరకు ఎందుకు బయటపెట్టలేదు?. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ వల్లే ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైందని సీఎం హెూదాలో రేవంత్ రెడ్డే చెప్పారు.. ఎందుకు అరెస్ట్ చేయలేదు?. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏడాదిగా విచారణ కమిషన్ గడువును పొడిగిస్తున్నారే తప్ప కేసీఆర్ ను ఎందుకు విచారించలేదు?. మీరు విచారణ చేస్తూ కేంద్రం ఎందుకు పట్టుకురావడం లేదంటే ఏమనాలి?. మీకు దమ్ముంటే సీబీఐ విచారణ కోరండి... కేసును సీబీఐకి అప్పగించండి. దోషులందరినీ అరెస్ట్ చేసి బొక్కలో వేస్తాం అని అన్నారు. ప్రధాని మోదీని పెద్ద బీసీ, నన్ను చిన్న బీసీ అంటూ బీసీ సమాజాన్ని అవమానిస్తవా? మోదీ బీసీయే కాదని చెప్పిన ముఖ్యమంత్రే... ఇయాళ పెద్ద బీసీ అంటున్నారు అని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు వస్తుంటే.. .రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, ఉద్యోగులకు డీఏలు, జీపీఎఫ్ సొమ్ము, రిటైర్డ్ బెన్ ఫిట్స్, ఫీజు రీయంబర్స్ బకాయిలపై ప్రకటన చేస్తారని ఆశపడ్డ పట్టభద్రులు, ఉద్యోగులను నిరాశకు గురి చేసినవ్. ఉద్యోగులకు ప్రతినెలా జీతం ఇవ్వడం మీ బాధ్యత... వాళ్లు పనిచేస్తేనే జీతాలిస్తున్నవ్ కదా... ఏదో బిచ్చమేస్తున్నట్లు మాట్లాడతారా?. 6 గ్యారంటీలు సహా మేనిఫెస్టో హామీలన్నీ అమలు చేశారని భావిస్తే... ఆ పార్టీకే ఓటేయండి అని అన్నారు.

## బండి సంజయ్ క్రికెట్‌ను రాజకీయాలతో ముడి పెట్టడం సిగ్గు చేటు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బండి సంజయ్ క్రికెట్‌ను రాజకీయ లతో ముడి పెట్టడం సిగ్గు చేటని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాల యంలో మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం మరోసారి బయటపడిందనీ అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ పెట్టలేదన్నారు. పాకిస్థాన్ పేరు, మతం పేరు చెప్పకుండా ఏనాడైనా ఓటు అడిగారా? శ్రీరాముడిని అడ్డు పెట్టుకొని అధికా రంలోకి వచ్చిన పార్టీ బీజేపీ అని. శ్రీరాముడే బీజేపీని స్థాపించిన ట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. బండి సంజయ్ కు ఓటేసిన వాళ్ళు బాధపడే పరిస్థితి వచ్చిందని, మత విద్వే షాలు రెచ్చ గొట్టి లబ్ధి పొందడం బండి సంజయ్‌కి అలవాటుగా మారిందని  అన్నారు. మీరు సంపన్నులను పెంచి పోషించడం తప్ప మీరు పేదలకు చేసిందేమీ లేదని అన్నారు . ఏడాది పాలనలో 56 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ అక్రమాలపై కేసులు పెట్టామని, ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరమని దానిపైనా కేసులు పెట్టామని అన్నారు. మీరు చొరవ చూపి విదేశాల్లో దాక్కున్న వారిని ఎందుకు రప్పించడం లేదో చెప్పాలి అని అన్నారు. గుజరాత్ అభివృద్ధి _గురించి మాట్లాడే సంజయ్... తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి ఎందుకు మాట్లాడరని. ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు అని అన్నారు. ఇప్పుడే ఇండియా-పాకిస్థాన్ గుర్తొస్తాయని . తెలంగాణ అభివృద్ధిలో మీ పాత్ర ఏమిటి? అని ప్రశ్నించారు.బీసీల మీద ప్రేమ ఉంటే మోడీని ఒప్పించి 9వ షెడ్యూల్ చేర్పించాలి. సమగ్ర కుటుంబ సర్వే ఆఫీసియల్ కాదు..అది ఒక్క రోజులో చేసిన తప్పుల తడక అని అన్నారు.కుల గణనను కేటీఆర్ 51 శాతం చూపించారు.. నాలుగు కేటగిరి లు చూపించారు.మేము 56 శాతం బీసీలు వున్నారని చూపెట్టాం..బండి సంజయ్ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు అని అన్నారు.మిగిలిన 3.1 శాతం కుటుంబాలు కూడా సర్వే చేస్తున్నాం..కేసీఆర్,కేటీఆర్ హరీష్ రావు లాంటి వారికి కూడా 28 వరకు అవకాశం ఇస్తున్నాం అని అన్నారు. పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలి...అభివృద్ధి సంక్షేమం వైపు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రయాణిస్తుంది. జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయండి...మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మంచి మెజారిటీ తో గెలుస్తున్నారు అని అన్నారు.పట్టభద్రుల సమస్యలు పరిష్కారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు పలువు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 26 ఫిబ్రవరి 2025



### అధికార దుర్వినియోగంపై

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నెర్ర

- సిరిసిల్లలో వరుస ఘటనలపై కేటీఆర్ సీరియస్
- సిరిసిల్ల కలెక్టర్‌పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల నియోజకవర్గంలో ఇటీవల కలెక్టర్ సందీప్ ఝా తీరుపట్ల ఎమ్మెల్యే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీరియస్ గా ఉన్నారు. అమాయక ప్రజలపై కలెక్టర్ అక్రమ కేసులు బనాయిస్తూ వారి పొట్టకొట్టడం పట్ల కేటీఆర్ కన్నెర్ర చేసారు.ఇప్పటికే ట్రేడ్ లైసెన్స్ ను బూచిగా చూపెట్టి తన ఫోటో ఉన్న కారణంగా పేరు శ్రీనివాస్ ఛాయ్ దుకాణం కలెక్టర్ మూసెయ్యడమే కాకుండా మొత్తానికి టీ స్టాల్ ను ఎత్తేయడం పట్ల ఆవేధన వ్యక్తం చెయ్యడమే కాకుండా శ్రీనివాస్ కుటుంబానికి బాసటగా నిలిచి తిరిగి టీ స్టాల్ ఏర్పాటుకు భరోసా ఇచ్చిన విషయం తెలిసిందే, దానితో పాటు రైతు అబ్బాడి రాజిరెడ్డిపై అక్రమ కేసులు బనాయించి జైల్లో వేయించడం,అగ్రహారంలో పాలశీతలీకరణ కేంద్రం మూయించి రైతులు రోడ్డు పైకి లాగడం,సిరిసిల్ల పట్టణంలో జిందం మహేందర్ అనే వ్యక్తికీ సంబందించిన విషయంలో కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి బార్, రెస్టారెంట్



మూయించడంతో పాటు అనేక మందిపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురిచేస్తూ కలెక్టర్ కేవలం రైతులు,సామాన్య ప్రజలపై దౌర్జన్యం చేయడం పట్ల కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసారు..రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటకే లగచర్ల తో పాటు హైడ్రా,మూసి బాధితులతో పాటు అనేక ప్రజా సమస్యలు,ప్రభుత్వ అక్రమాలపై కేటీఆర్ స్పందించి బాసటగా నిలవడమే కాకుండా కేంద్ర ప్రభుత్వానికి కూడా పిర్యాదు చేసిన విషయం తెలిసిందే..ఇక అటూ సిరిసిల్ల కలెక్టర్ ఆగడాలపై శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనా చారితో పాటు పార్టీ ఎమ్మెల్యేలు వివేకానంద గౌడ్,కల్వకుంట్ల సంజయ్ లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించడంతో సచివాలయంలో సీఎస్ శాంతి కుమారిని కలిసి స్వయంగా సిరిసిల్ల కలెక్టర్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అధికారం దుర్వినియోగం చేసి ప్రజల్ని భయపెడుతున్నారని సిరిసిల్ల కలెక్టర్‌పై సీఎస్‌కు కంప్లైంట్ చేసారు. సామాన్యులను, రైతులను అనవసరంగా ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ అధికారులు పనిచేస్తున్నారని సీఎస్ కు తెలిపారు. మొన్న టీ షాపు యజమానిని ఇబ్బంది పెట్టారు. నేడు కార్యకర్తలను ఇబ్బంది పెట్టారు.. ఇలా మొదటి సారి కాదని.. రోజూ ఇదే తంతు అని రాష్ట్రంలో అధికారుల పనితీరుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా అధికారులను నియంత్రించాలని విజ్ఞప్తి చేసిన నేతలు నియంత్రించకపోతే బీఆర్ఎస్ తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ప్రకటించారు.

## గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు అన్యాయం

- ఇంటికో ఉద్యోగం అన్న కేసిఆర్ కుటుంబానికే నాలుగు ఉద్యోగాలు
- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ ఉద్యమం సమయంలో ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాళ్ళింట్లో నాలుగు ఉద్యోగాలు ఇచ్చాడని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తే, బిఆర్ఎస్ ప్రభుత్వం రాగానే రద్దు చేసిందన్నారు. గత పది సంవత్సరాల నుండి ఎలక్షన్లకు ముందు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని హామీలు ఇచ్చి తర్వాత నోటిఫికేషన్ లను రద్దు చేసిన విషయాన్ని ప్రజలు గమనించారన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి నిరంకుశ, నియంతృత్వ పాలనను ప్రజలకు అందించిన వైనాన్ని నిరుద్యోగులు, ఉద్యోగులు, వారి కుటుంబాలు గమనించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి పట్టం కట్టారని వెల్లడించారు. దేశంలో 11



సంవత్సరాల నుండి ప్రభుత్వంలో ఉన్న బిజెపి పార్టీ 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ కనీసం రెండు కోట్ల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, దీనికి ఇక్కడి కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే తొమ్మిది నెలల కాలంలో 56వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. యువకులకు విద్య తో పాటు మానసిక వికాసానికి, శారీర వికాసాని దేశంలో ఎక్కడా లేనివిధంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు కేసీఆర్ని కోరుకుంటున్నారు అని చెప్పుకుంటున్న కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిన ఇక్కడి జిల్లాలలో ఎమ్మెల్సీ ఎలక్షన్ లలో అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదో చెప్పాలని అన్నారు. యువకులకు డ్రగ్స్ ను గంజాయిని అలవాటు చేసిన పాపం కేటీఆర్ దేనని,ఇతర దేశాల నుండి సిరిసిల్ల వరకు ఉన్న లింకును త్వరలోనే అన్ని ఆధారాలతో బయటపెడతామని కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఇక్కడి ప్రాంతం నుండి కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ మాట్లాడే ముందు వెనుక చూసుకొని మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా పని చేసి ఓటు అడుగుతుందని, రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు ఆకునూరి బాలరాజు, గడ్డం నరసయ్య, అడ్డగట్ల శంకర్,కోడం అమర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదవాలి

**సూర్య రుద్రంగి**

విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ అన్నారు. మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా పదవతరగతి విద్యార్థులకు పరీక్ష సమయం దగ్గర పడుతుండటంతో కష్టపడి చదివి అధిక GPA సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.



విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ కార్య క్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కరస్పాం డెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ ఐకేపీ కార్యాలయంలో చోరీ

- చోరీకి గురైన ట్రాక్టర్, కాజాల కుట్టు మిషన్
- ముస్తాబాద్ ఐకెపిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ ఐకేపీ కార్యాలయంలో దొంగలు పడ్డారు.ఐకెపి ఆవరణంలో ఉన్న ట్రాక్టర్,కాజాల కుట్టు మిషన్ దొంగిలించారు.వివరాల్లోకి వెళితే.. ముస్తాబాద్ ఇందిర క్రాంతి పథంలోని ట్రాక్టర్ను దొంగలు దొంగిలించారు. రూ 5 లక్షల విలువైన ట్రాక్టర్ చోరీకి గురైన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.ఐకెపి ఏపిఎం దేవరాజు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నాలుగేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఐదు లక్షలు వేచించి ఐకెపి ఆధ్వర్యంలో ట్రాక్టర్ ను రైతులకు అద్దెకిచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.అయితే నాటి నుంచి ఇప్పటివరకు రైతులకు అద్దెకి ఇవ్వకపోగా.. ఐకెపి కార్యాలయం పక్కనే ఉన్న షెడ్డులో నాలుగేళ్లుగా వృధాగా ఉంటుంది.ఇదే అదునుగా భావించిన దొంగలు షెడ్ వెనకా భాగంలో ఉన్న షట్టర్ ద్వారా లోపలికి ప్రవేశించి ట్రాక్టర్ను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు.గత బుధవారం రోజున ఐకెపి ఆవరణలో ఉన్న ట్రాక్టర్,కాజాల కుట్టు మిషన్ లేదు.దీంతో ఐకెపి ఏపీఎం దేవరాజు ముస్తాబాద్ పోలీసులను ఆశ్రయించాడు. ఐకెపిలో ఉన్న ట్రాక్టర్ కాజాల కుట్టు మిషన్ అపహారాలకు గురైనట్లు ముస్తాబాద్ ఎస్సై గణేష్ కు తెలుపగా సంఘటన స్థలాన్ని సీఐ మొగలితో ముస్తాబాద్ ఎస్సై గణేష్ పరిశీలించారు.డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం ఆధారాలు సేకరించారు ఎస్సై మాట్లాడుతూ ట్రాక్టర్ ఆచూకీ తెలిపిన వారు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ప్రసన్న హరికృష్ణ గెలుపుకు విస్తృత ప్రచారం నిర్వహించిన నాయకులు

**సూర్య బోయినపల్లి**



ఈ నెల 27 వ తేదిన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల లో ఒక గొప్ప విద్యావేత్త మేధావి అయిన ప్రసన్న హరికృష్ణని భారీ మెజారిటీతో మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ లోని సీరియల్ నెంబర్ 3 పై వేసి గెలిపించాల్సిందిగా ఆయన అభిమానులు బీసీ సంఘాల నాయకులు మండలంలోని కోదురుపాక మన్వాడ మల్లాపూర్ కొత్తపేట గ్రామాలలో విస్తృతంగా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య వ్యాపారులకు విద్యావేత్తకు జరుగుతున్న పోరాటంలో నిరుద్యోగులు పట్టభద్రులు విద్యావంతులు అయినా ప్రసన్న హరికృష్ణను గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచారంలో మెడిదుల మల్లేశం, పెంచాల మహేష్, రాజు, జగన్, శ్రీకాంత్, నాగరాజు, వెంకటేష్, గోవర్ధన్, పెరుక మహేష్ వున్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆవిష్కరించారు.ఈ నెల 24 నుండి 28 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబం, దేశ అభివృద్ధికి మహిళా సాధికారత ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ పొదుపు చేయడం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ టీ.ఎన్.మల్లికార్జున రావు, జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి పి.బి.శ్రీనివాస చారి, జిల్లా పౌరసంబంధాల అధికారి వి.శ్రీధర్ పాల్గొన్నారు.

## సిపిఎం మండల కమిటీ నియామకం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో సిపిఎం హమాలి కమిటీని ఏర్పాటు చేశారు, ఈ కమిటీ నియామకం సిపిఎం మండల కార్యదర్శి జువ్వాజి విమల ఆధ్వర్యంలో వేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో విమల మాట్లాడుతూ హమాలీల వేతన విషయంలో మరియు రైతుల గిట్టుబాటు ధర కల్పించే విధంగా హమాలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి సిపిఎం పార్టీ ద్వారా తీసుకువెళ్తామని ఆమె అన్నారు, హమాలీల పక్షాన పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీలు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలు ప్రారంభం అయ్యాయి.అందులో భాగంగా ఉదయం గణపతిపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం జరిగింది. ఆలయ కార్యవర్గ సభ్యులు గుడికందుల శ్రీనివాస్ ఇంటి నుండి పుస్తెలు మట్టెలు తేవడం జరిగింది. అలాగే కార్యవర్గ సభ్యులు బోనగిరి శ్రీనివాస్ గృహం నుండి పట్టు వస్త్రాలు,కళ్యాణం, సామాగ్రి, పూలు, పండ్లు, పలువురు ముత్తయిదువలు తీసుకువచ్చి కళ్యాణం ఘనంగా నిర్వహించారని, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీటి.జీవన్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దాతలకు స్వామివారి ప్రసాదం వేద బ్రాహ్మణులచే అందించారు. ప్రముఖ వేద పండితులు పురాణ బ్రహ్మ బిరుదాంకితులు సభాపతి బ్రహ్మశ్రీ తిగుళ్ళ విశు శర్మ, నారాయణ శర్మ, ఆలయ అర్చకులు రోహిత్ శర్మ కళ్యాణం క్రతువు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ బట్టు సుధాకర్, ట్రస్ట్ సభ్యులు కొత్త మోహన్, వీరభత్తిని శ్రీనివాస్, గుడిగందుల శ్రీనివాస్, కొత్తపల్లి శ్రీనివాస్, ముసిపట్ల లక్ష్మీనారాయణ, కొత్తపల్లి నాగ భూషణం, ఉటూరి ఉమాపతి, బోనగిరి శ్రీనివాస్,బట్టు అరుణ్, అనంతుల ప్రేమ్ కుమార్, ఎర్ర రంజిత్కుమార్,మానుక సంతోష్ ఎనగందుల నాగ భూషణం, రాచకొండ మురళీధర్. నూనె రాధాకృష్ణ, భక్తులు, మాతలు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్నహరికృష్ణకు మద్దతుగా ప్రచారం

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని ఎద్దండి, ములరాంపూర్, బర్దిపూర్,వేములకుర్తి గ్రామలలో మంగళవారం మాజీ సర్పంచ్ న్యాయవాది సంఘం సాగర్,సినియర్ జర్నలిస్ట్ అంకతి భరత్ కుమార్‌లు గ్రామలలోని పట్టబద్రుల ఇల్లలో వారిని కలిసి ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 27 గురువారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరుస సంఖ్య 3 పైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ప్రసన్న హరికృష్ణను భారీ మేజరిటితో గెలిపించాలని కోరుతు కరపత్రాలు అందచేసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్‌లు అరె రమేష్, మాలేపు శంకర్, భూమల సాయేందర్, దుబ్బాక సురేష్, అజయ్, ప్రదీప్ కర్క, విక్రమ్, గంగయ్య, సాయికుమార్, అశోక్ తదితరులు పాల్గోన్నారు.

## శివ పార్వతి ఉత్సవ విగ్రహాలు బహుకరణ

**సూర్య ఎండపల్లి**



మండలంలోని కొత్త పేట గ్రామంలోని నూతముగా నిర్మించిన సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం జరుపుటకు జీరెడ్డి అనుష మహేందర్ రెడ్డి దంపతులను సంప్రదించగా శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆంజనేయ ఆలయామునకు బహుకరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మా వివాహ వార్షికోత్సవం సందర్భంగా శివపార్వతుల విగ్రహములను బహుకరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు, కాగా ఉత్సవ విగ్రహాలు బహుకరించినందుకు జిరెడ్డి అనూష మహేందర్ రెడ్డి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీతారామఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన అడిషనల్ డిఆర్డిఓ

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని పెంబట్ల రంగపేట గ్రామంలో మంగళవారం జగిత్యాల జిల్లా అడిషనల్ డిఆర్డిఓ మదన్ మోహన్ నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా కోనాపూర్ గ్రామంలో ని ఫీడర్ ఛానల్ వర్క్ మాస్టర్ ను పరిశీలించారు. అలాగే పెంబట్ల రంగపేట గ్రామాల్లో పౌల్ట్రీ షెడ్డులను పరిశీలించారు. దుబ్బ రాజన్న జాతర సందర్భంగా సానిటేషన్ పనులను పరిశీలించారు.ఆయన వెంట ఏ వి ఓ దేవేందర్ రెడ్డి, ఎంపీడీవో చౌదారపు గంగాధర్, ఎంపీ ఓ సలీం, ఏపీవో శ్రీలత, పంచాయతీ కార్యదర్శి రవి, నరేష్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,గంగాధర్ తదితరులు ఉన్నారు.

## క్యూ లైన్‌లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- జాతరకు పటిష్ట బందోబస్తు - జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య సారంగపూర్**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకునే భక్తులకు క్యూలైన్లో వచ్చేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సారంగాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ఏర్పాట్లను మంగళవారం రూరల్ సిఐ కృష్ణారెడ్డితో కలిసి పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాలకు జగిత్యాల జిల్లా నుండే కాక చుట్టుపక్కల జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టను న్నట్టు తెలిపారు. బయటకు వెళ్లే మార్గంలో భారీ కేడ్లు ఏర్పాటు చేసి క్రమ పద్ధతిలో భక్తులు బయటకు వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయంలో కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నాయంగా జనరేటర్ ఏర్పాటు చేసి తక్షణమే కరెంటు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విఐపిల పేరిట సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట సారంగపూర్ ఎస్సై దత్తాత్రి, ఆలయ అధికారి రజనీకాంత్, ఫౌండర్ ట్రస్ట్ పోరండ్ల శంకరయ్య ఉన్నారు.

## పెద్ద చెరువును ఎస్సారెస్పీ నీటితో నింపాలి

**సూర్య, రాయికల్**



వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి కష్టాలు రాకుండా పెద్ద చెరువు ను ఎస్సారెస్పీ నీటీతో నింపాలని రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణ పెద్ద చెరువును ఎస్సారెస్పీ డి-52 కెనాల్ నీటితో నింపాలని రాయికల్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహ సిల్దార్‌కు మంగళవారం రైతు లు వినతి పత్రాన్ని అందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం చెరువులో నీటి స్థాయి అధికంగా ఉందని, ప్రస్తుతం చెరువులోని నీరు అడుగంటి పోతున్నదని త్రాగు, సాగునీటి కష్టాలు రాకుండా అధికారులు ముందస్తు అప్రమత్తమై చెరువులో నీళ్లు నింపాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుతారి తిరుపతి, ముత్యం రాజు, మహేష్ గౌడ్ గంగారెడ్డి, రాము, పడాల గోపి, సత్యం, నరేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రామ రాజ్య స్థాపన కోసం బీజేపీకి ఓటు వేయాలి

**సూర్య, కోరుట్ల టౌన్**



దేశ భవిష్యత్తు కోసం,రామ రాజ్య స్థాపన కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని బిజెపి పదవ వార్డు ఇంచార్జి ఆదిపెల్లి మహేష్ గౌడ్ కోరారు. పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులను, ప్రజలను ఇబ్బందుల పాలు చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి న్యాయం చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో 148,149 బూత్ అధ్యక్షులు మేకల గణేష్ పాల్గొన్నారు.

## దుబ్బ రాజన్న జాతరకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన నాయకులు

**సూర్య సారంగాపూర్**



జగిత్యాల జిల్లాలోనే ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 26 నుంచి 28 వరకు అత్యంత వైభవంగా జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను సారంగాపూర్ మండల నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి జాతర బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి మేడిపల్లి మనోహర్ రెడ్డి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు సొల్లు సురేందర్, కోనాపూర్ మాజీ సర్పంచ్ తోడేటి శేఖర్ గౌడ్ ఉన్నారు.

## నూరు శాతం పన్ను వసూలు చేయాలి అదనపు కలెక్టర్

**సూర్య కోరుట్ల రూరల్**



పైడిమడుగు గ్రామంలో పారిశుద్ధ్య పనులను అకస్మిక తనిఖీ చేసిన గౌరవ అదనపు కలెక్టర్ బిఎస్ శ్రీలత పారిశుద్ధ్య పనులలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని, నూరు శాతం పన్నులు వసూలు చేసి వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా తగు ఏర్పాట్లు చెయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వోదెల రామకృష్ణ, మండల ప్రత్యేక అధికారి ఆర్డిఓ జివాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పడాల శేఖర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హిమ్మత్ రావు పేటలో ఘనంగ శివ కళ్యాణం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావు పేట గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం పండెండు గంటలకు శివ పార్వతిల కళ్యాణం అర్చకులు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగ జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 2012 సంవత్సరంలో శివాలయం నిర్మించారు, అప్పటి నుండి ప్రతి సంవత్సరం కల్యాణంతో పాటు శివరాత్రి వేడుకలను గ్రామస్తులు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. మంగళవారం నాడు గ్రామంలో పదమూడవ (13) వ సంవత్సరం శివ కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి పుణుగోటి ప్రశాంతి, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పుణుగోటి కృష్ణారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివ రామకృష్ణ**

**సూర్య మల్యాల**



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివ రామకృష్ణ అన్నారు. మంగళవారం కళాశాలలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోతె శివ రామక్రిష్ణ మాట్లాడుతూ వచ్చే మార్చి నెల 5 నుండి 20 తారీకు వరకు ఇంటర్ పరీక్షలు జరుగనున్న దృష్ట్యా విద్యార్థులు సమయం వృధా చేయకుండా శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కీలకమైనదని, ఇంటర్మీడియట్ తర్వాత తమ భవిష్యత్తును సరైన దారిలో నిర్మించుకునేందుకు విద్యార్థులకు అవకాశం కలుగుతుందన్నారు అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు శ్రీవాణి, అత్తినేని శ్రీనివాస్, వేనేపల్లి సంధ్య, మహమ్మద్ నవాబ్, యముల శ్రీనివాస్, గగడం రచన, బాసని నరేష్, పురాణం శ్రీధర్, దమ్మయ్య శ్రీకాంత్, కేశవేని శ్రీనివాస్, నగునూరి పూర్ణిమ, ఆవారీ సంపత్, అక్తరి భాను, నాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్సీ ఎన్నికల్లో డా. మొహమ్మద్ ముస్తాక్ అలీకి ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్: కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న డా. మొహమ్మద్ ముస్తాక్ అలీకి ఆమ్ ఆద్మీ పార్టీ (%ూూూ%) తమ పూర్తి మద్దతును ప్రకటించింది. ఆప్ రాష్ట్ర కన్వీనర్ మాట్లాడుతూ, తాత్కాలిక ప్రయోజనాల కోసం ఓటును అమ్ముకోవద్దని, దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే సమర్థ నాయకుడిని గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.భాజపా, కాంగ్రెస్ పార్టీలను తీవ్రంగా విమర్శించిన ఆయన, ఈ రెండు పార్టీలు గతంలో ఎన్నో వాగ్దానాలు చేసుకున్నా గ్రాడ్యుయేట్ సమస్యలపై ఏ చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఉద్యోగావకాశాలు, కెరియర్ అభివృద్ధి వంటి కీలక సమస్యలను ఆ పార్టీలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ బాధలు, అనుభవాలను గుర్తుపెట్టుకుని తమ భవిష్యత్తును బలోపేతం చేసే నిజమైన నాయకుడిని ఎంచుకోవాలని సూచించారు.డా. మొహమ్మద్ ముస్తాక్ అలీ గ్రాడ్యుయేట్ల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నారు. ఉద్యోగ అవకాశాలు, విద్యార్థుల భవిష్యత్తు, కార్పొరేట్ ప్రభావాన్ని తగ్గించే విధానాలు ఆయన ప్రాధాన్యత ఇస్తున్న అంశాలుగా పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ల భవిష్యత్తును మెరుగుపరిచే శక్తి, సామర్థ్యం డా. ముస్తాక్ అలీకి మాత్రమే ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ స్పష్టం చేసింది.కార్యాచరణతో కూడిన నాయకత్వం కావాలంటే అభ్యర్థి నెం. 43 కి ఓటు వేసి మద్దతునివ్వాలని ఆప్ నాయకులు విజ్ఞప్తి చేశారు. డా. ముస్తాక్ అలీనే నిజమైన గ్రాడ్యుయేట్ల ప్రతినిధి అని, ఆయన గెలిస్తేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది.గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ భవిష్యత్తును పరిరక్షించుకునేందుకు, తగిన గౌరవాన్ని పొందేందుకు నెంబర్ 43కి ఓటు వేసి, నిజమైన మార్పును తీసుకురావాలని కోరుకుంటున్నాం అని అన్నారు.



## కొత్తపల్లిలో బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలోని పలు వార్డులలో జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రుల ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు, ఈసందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతుంటే అభ్యర్థులు దొరకడం లేదని కేవలం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో మాత్రమే బయటి వ్యక్తికి కండువా కప్పి నామమాత్రపు పోటీలో ఉందని, టీఆర్ఎస్ పోటీ చేయడానికి భయపడి పారిపోయిందని ఎద్దేవా చేశారు, ప్రశ్నించే గొంతుక వినిపించాలంటే ప్రతిపక్షం బలంగా ఉండాలని, మేధావులు వేసే ఓటు అధికార పార్టీకి కనువిప్పు కలిగేలా ఉండాలని, కోరారు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం లేదని, నిరుద్యోగ భృతి 4 వేల రూపాయలు ఇస్తామని ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు, పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక బిజెపి బలపరిచిన అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటును వేయమని విజ్ఞప్తి చేశారు, ఈకార్యక్రమంలో రాచపల్లి ప్రశాంత్, శీవర్తి ప్రవీణ్, అఖిల్, జోరుక శ్రీను, గుర్రం పరుశురాములు, అవంచ వెంకటేష్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు

## దిన దినాన అభివృద్ధి చెందుతున్న గ్రామాలు, పల్లెలు.

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి.**

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలంలోని చిగురు మామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఊరిలో ప్రతి పల్లెలో ఎక్కడ మట్టి రోడ్డు కనబడకుండా సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు అభివృద్ధి చెందుటకు ప్రజలు సహకరించాలని కోరుతూ గ్రామపంచాయతీలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వధ్యేయం, ఎపుడు ప్రజా ప్రయోజనాలకోసం అహర్నిశలు ప్రజలకోసం పనిచేసే ప్రజా నాయకులు ఒక్క కాంగ్రెస్ లోనే ఉన్నారని తెలుపుతూ, ఎవరు ఎన్ని అడ్డంకులు చేసిన ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు ఆపలేరని తెలిపారు. ఒక్కో గ్రామానికి 30 లక్షల సిసి రోడ్లు, డ్రైనేజీలు మరమ్మతుల కొరకు, పల్లెలకు 20 లక్షలు సిసి రోడ్లు డ్రైనేజీల మరమ్మతులకు, మంజూరు అయిన్నాయి. ఇట్టి అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వము పై బీ ఆర్ ఎస్ బిజెపి హామీలను ప్రకటనలను ప్రజలు నమ్మవద్దని, సీఎం రేవంత్ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గం రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాయకత్వంలోనే ప్రజలకు పేదలకు న్యాయం జరుగుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వము ఎప్పుడూ అభివృద్ధి కార్యక్రమాలలో ముందు ఉంటదని తెలిపారు.



## ధనస్వామ్య రాజకీయాలకు చరమగీతం పాడండి

**సూర్య, హుజురాబాద్**

ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాల్సిన ఎన్నికల్లో ధనస్వామ్య రాజకీయాలకు, చైతన్యవంతులైన ఉపాధ్యాయులు చరమగీతం పాడాలని కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ ఎర్రగుంట అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ఆయన ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగం మీద, ఉపాధ్యాయ సమస్యల పైన గత 36 సంవత్సరాలుగా పోరాటం చేసినట్లు తెలిపారు. ఒకవైపు ఉపాధ్యాయ ఉద్యమాల్లో పనిజేసిన వారు, మరొక వైపు విద్యా వ్యాపారులు పోటీలో ఉన్నారని, మరొక పార్యంలో శ్రామిక వర్గాలకు చెందిన వారు, శ్రమను దోచుకొని సంపన్నులైన వారి మధ్యన పోటీ జరుగుతోందని అన్నారు. మేధావులైన ఉపాధ్యాయులు ధన రాజకీయాలను ఓడించాలని కోరారు. వ్యాపారులు వారి ఆస్తులు అభివృద్ధి కోసం ఆరాటపడతారు తప్ప ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధి కోసం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కాదనే నిజాన్ని ఉపాధ్యాయులు గ్రహించాలని కోరారు.విద్యార్థులం దరికి సమానమైన, నాణ్యమైన, శాస్త్రీయమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పోరాడుతానని అన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్ లో 20 శాతం నిధులు కేటాయించేలా ఉద్యమిస్తానన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చట్టసభలలో ప్రశ్నించే గొంతుకగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కోల రాజమల్లు, గుంటి ఎల్లయ్య, డి. హరికిషన్, నేదునూరి కనకయ్య, దేవదానం, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పోచయ్య, ప్రధాన కార్యదర్శి బండిపల్లి పరశురాములు పాల్గొన్నారు.

## వి.ఎస్.ఆర్ .లో 35 మందికి క్యాంపస్ ప్లేస్మెంట్స్

**సూర్య, హుజురాబాద్ రూరల్.**

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో ని వి ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్లో 35 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించినట్లు కళాశాల డైరెక్టర్ మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం కళాశాలలో వి. ప్రాసెస్ మల్టిపుల్ కెరియర్ సర్వీసెస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, ఫీన్ వర్స్ , ఎస్ ఎస్ ప్లస్, ఐటీ సొల్యూషన్స్ , ఫిన్వర్జ్ కంపనీ అధికారులు వచ్చి 82 మంది విద్యార్థులు హాజరు కాగా ఇంటర్వ్యూ నిర్వహించి 35 మందిని ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్, ప్రిన్సిపాల్ వి.వి.ఎన్. హనుమకుమార్ , వైస్ ప్రిన్సిపాల్ శనిగరపు రజిత, ప్లేస్మెంట్స్ ఆఫీసర్ తాళ్లపల్లి అజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ పాతిరెడ్డి హరీష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

### అలరించిన కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంగళవారం జరిగిన విద్యార్థుల వీడ్కోలు సమావేశం అలరించింది. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. మంచి ఫలితాల కోసం పలువురు వక్తలు విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు. పిల్లలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆంజనేయరావు , సత్య వర్ధన్ రావు మదన్మోహన్రావు పున్నం చందర్ తులసీదాస్ మురళీమోహన్ విజేందర్రెడ్డి వనమాల తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ మొబైల్ స్టోర్ లో సరికొత్త మొబైల్ Vivo V50 ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ పట్టణంలోని టూ టౌన్ ఏరియాలోని ఎస్ మొబైల్ స్టోర్ లో భారతదేశపు నెంబర్ వన్ గా నిలిచిన వివో కంపెనీలోని కొత్త మోడల్ అయిన సరికొత్త టెక్నాలజీతో వివో వి50 మొబైల్ ను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సెల్ ఇన్ ఫ్లుయెన్సర్ పావని గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ మొబైల్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వివో మేనేజర్ లు పి.శ్రీకాంత్,కే. భాస్కర్ లు హాజరయ్యారు, అనంతరం ఎస్ మొబైల్ షాప్ యాజమాన్యం పులి ప్రవీణ్ గౌడ్, వివో విబిఎ షాబాజ్ ఖాన్ లు మాట్లాడుతూ వివో వి50 మొబైల్ కొన్న ప్రతి కస్టమర్ కి అద్భుతమైన ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఇలాంటి గొప్ప అవకాశాన్ని కస్టమర్లు సద్వినియం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ ఎన్.నరేష్ కుమార్,వికాస్ రావు, సయ్యద్ యాసిన్, శ్రీనివాస్ రెడ్డి, కే.మహేష్ పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.

**- ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతలు సమర్థవంతంగా అమలు అయ్యేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా లోని %మీజ% ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పి స్వయంగా పరిశీలించి భద్రత పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 53 పట్టభద్రులు,18 ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పోలీస్ కేంద్రాల వద్ద %దీఱూ% ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా తీవ్రంగా పరిగణిస్తాం అని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే డైల్ 100 నంబర్కు సమాచారం అందించాలని సూచించారు.

## ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు

**- సురభి పాఠశాల అధినేత చిప్ప వీరేశం**

**సూర్య గంగాధర**




పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు సూచించిన ఒక ప్రణాళికతో చదివితే, ఒత్తిడిని అధిగమించి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని సురభి కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ వీరేశం అన్నారు. మంగళవారం గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలోని సురభి కాన్వెంట్ హై స్కూల్ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ బంగారు భవితకు పదో తరగతి అని, తదుపరి మీరు ఎంచుకునే విద్య కీలక మలుపునిస్తుందని విద్యార్థుల్లో చైతన్యం నింపారు. విద్యార్థులు పరీక్షలంటే ఒత్తిడికి లోను కాకుండా ఉపాధ్యాయులు చెప్పే ప్రణాళితో అన్ని సబ్జెక్టులపై కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలను సాధిస్తే పాఠశాలకు, మీయొక్క తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు వస్తుందని అలాగే మీ యొక్క బంధుమిత్రుల కుటుంబంలో మంచి గౌరవం లభిస్తుందని అన్నారు. మీరు చదివే ప్రతి అంశము పైతరవుతులకు ఉపయోగపడుతుందని గ్రహించి ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని శ్రద్ధతో విని ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలను సాధించగలుగుతారని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలను చూపరులను ఆకట్టుకొని ఆనందంపజేశాయి. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీర నర్సయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 14 నెలలుగా నిరుద్యోగ భృతి ఇవ్వనోళ్లు పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తారా..?

## - బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల్లో భాగంగా నిరుద్యోగులకు ప్రతి నెల రూ 4 వేలు అందిస్తామని హామీ ఇచ్చి నేడు నిరుద్యోగులందరిని మోసం చేసిందని, నిరుద్యోగుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 నెలలైనా నిరుద్యోగ భృతి ఇవ్వలేని దుస్థితిలో ఉందని, ఒక్కో నిరుద్యోగికి రూ.54 వేలు ప్రభుత్వం బాకీ పడిందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇవ్వలేనోళ్లు నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, ఏటా జాబ్ క్యాలెండర్ లాంటి ప్రధాన అంశాలతో నిరుద్యోగ యువతీ యువకులను నిలువునా మోసం చేసిందన్నారు. పట్టభద్రుల సమస్యల పట్ల గత బిఆర్ఎస్ ప్రభు



త్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, అందుకే నేడు మొఖం లేక ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి కి వచ్చిందన్నారు. గత సీఎం కెసిఆర్ అడుగుజాడల్లోనే సీఎం రేవంత్ రెడ్డి నడుస్తున్నారని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.కాంగ్రెస్ పాలన లో పట్టభద్రులకు ఏ లాంటి న్యాయం జరిగే పరిస్థితి కనబడడం లేదన్నారు. నిరుద్యోగ సమాజానికి అండగా నిలిచి, పట్టభద్రుల సమస్య పరిష్కారం కోసం గళం విప్పింది, కొట్లాడింది, ఉద్యమించింది, కేవలం బిజెపి, బీజేవైఎం మాత్రమేనన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. అందుకే జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఆనాడు 317 జీవోకు వ్యతిరేకంగా కొట్లాడి, ఉపాధ్యాయులకు అండగా నిలిచిన బిజెపికి నేడు ఉపాధ్యాయులు అందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని, బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యకు మొదటి ప్రాధాన్య త ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఈసందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, రాష్ట్ర కార్యదర్శి యువ క్రాంతి, కార్యాలయం కార్యదర్శి అరవింద్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ్డు అశోక్,గుండారపు సంపత్,తోట సాయి, అజయ్, సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి మహేష్,జోన్ అధ్యక్షులు పొన్నాల రామ్, శ్రీమంతుల అక్షయ్,తోట సతీష్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎక్స్ ప్లోరికా పాఠశాల క్రీడా వార్షికోత్సవం "స్పోర్ట్స్ స్పార్ట" వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక జ్యోతినగర్ ఎక్స్ ప్లోరిక పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు "స్పోర్ట్స్ స్పార్ట" అనే పేరుతో తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లోని పారమిత వరల్డ్ పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల డైరెక్టర్ వి.యు.యం.ప్రసాద్ జ్యోతిప్రజ్వలన చేసి, పాఠశాల క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులచే నిర్వహించ బడిన కవాతు, విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి వారిని ప్రోత్సహించారు. తల్లిదండ్రులకు, వారి తల్లిదండ్రులలో



ఉల్లాసాన్ని నింపే ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులు వారి నానమ్మలు, అమ్మమ్మలు, తాతయ్యలు ఆటలు ఆడుతుంటే సంతోషంతో కేరితంతలు కొట్టారు.ఈ సందర్భంగా క్రీడా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులను వారి కుటుంబ సభ్యులను, క్రీడలలో గెలుపొందిన వారిని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఇ. ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేశ్,ప్రాచీ, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, టి. యస్. వి. రమణ, హన్మంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మిష్ట, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా దుబ్బరాజన్న కళ్యాణం

**సూర్య సారంగాపూర్**

జిల్లాలోనే ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా దుబ్బ రాజన్న కళ్యాణం జరిగింది.స్వామివారిని అందంగా ముస్తాబు చేసి వేదికపై కూర్చోబెట్టి వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య కళ్యాణవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణ వేడుకలకు ప్రభుత్వం



తరపున జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పట్టు వస్త్రాలు సమర్పించారు. అలంకరించి వేదికపై ఆసీనులు చేసి దేవస్థానం ఆవరణలో మంగళవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పట్టు వస్త్రాలు ప్రభుత్వ తరపున సమర్పించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వడ్లూరి అనూష, తహసిల్దార్ జమీర్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఎస్సై దత్తాత్రి వ్యస్థాపకధర్మకర్త శంకరయ్య,మాజీ జడ్పిటిసి కోలుముల రమణ, మాజీ ఎంపీపీకొల జమునశ్రీనివాస్, మాజీ సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న, ఆకుల జమున రాజిరెడ్డి,తెలు రాజు, కొండ్రా రామచందర్ రెడ్డి,బేర మహేష్,తాడేటి శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.





# గొర్రెల కాపరుల సంఘ అధ్యక్షులుగా రాజ్ కుమార్

**సూర్య, హుజురాబాద్**





హుజురాబాద్ ప్రాథమిక గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షులుగా బద్దుల రాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఈ. మంజుల తెలిపారు. మంగళవారం సహకార సంఘం డైరెక్టర్లుగా ఎంపికైన ఏడుగురి నుండి అధ్యక్ష ఎన్నికల కార్యక్రమం చేపట్టగా రాజ్ కుమార్ ఒక్కరే నామినేషన్ వేయడంతో అతడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆమె తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా భాషాబోయిన రవి, డైరెక్టర్లుగా గంద్రకోట సారయ్య, భాషబోయిన రవి, లెంకలపల్లి రవీందర్, సింగరవేణి రవి, చేపూరి కొమరమ్మ, డి. స్వరూపలు ఎన్నికైనట్లు ఆమె తెలిపారు.

# దేవాలయానికి విరాళం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం నల్లగొండలోని శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి దేవాల యంకు మాజీ సర్పంచ్ నోముల సంపత్ గౌడ్, రజిత దంపతులు రూ.10116 విరాళం ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో దేవస్థానం చైర్మన్ బండారిపెల్లి లక్ష్మన్ గౌడ్, మల్యాల సంపత్ గౌడ్, భూత్కూరి శ్రీనివాస్, గాజుల అంజయ్య పాల్గొన్నారు.

# శివరాత్రికి ముస్తాబైన వీణవంక శివాలయం

## - నేటి నుండి శివరాత్రి మహోత్సవాలు

**సూర్య, వీణవంక**





వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో నేటి నుండి రెండు రోజుల పాటు జరిగే శివరాత్రి కళ్యాణ మహోత్సవా నికి శివాలయాన్ని మంగళవారం ఆలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీనివాస్ ఆధ్వర్యములో విద్యుత్ అలంకరణతో 2 వేల మందికి భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్ తెలిపారు. ఇదిలా ఉండగా వీణవంక మండలంలోని చల్లూరు మహా లింగేశ్వర స్వామి ఆలయం, నర్సింగాపూర్‌లోని ఉమామహేశ్వర ఆలయం, ఘన్ముకులలోని శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు నిర్వహించబ డతాయని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

# ఆకట్టుకున్న టెట్రా హెడ్రాన్ సైన్స్ ఫెయిర్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని టెట్రా హెడ్రాన్ మోడల్ స్కూల్ మంగళవారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి కిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు చేసిన పలు నమూనాలను పరిశీలించారు. గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, చంద్రయాన్, నేచర్ ఫార్మింగ్, పలు ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ముచ్చ నారాయణ రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి, సంతోష్ రావు, రాజిరెడ్డి, సంపత్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు షహనాజ్ బేగం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుండు పిన్నుపై శివయ్య నందీశ్వరుడు

## - జగిత్యాలలో సూక్ష్మ కళాకారుడి ప్రతిభ

**సూర్య జగిత్యాల**





జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణి నగర్ కు చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు డా.గుర్రం దయాకర్ గుండు పిన్నుపై శివయ్య, నందీశ్వరుని విగ్రహాలను రూపొందించి పలువురి మన్ననలు అందుకుంటున్నారు. వీటి తయారీకి గుండు పిన్ను నైలాన్ పెన్సిల్ కలర్స్ వాడినట్లు దయాకర్ తెలిపారు. ఈ అద్భుతమైన శివయ్య నందీశ్వరుని తయారు చేయుటకు 12 గంటల సమయం పట్టిందని తెలిపారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ శివయ్య నందీశ్వరుని తయారు చేశామని వివరించారు.

# వ్యవసాయ మార్కెట్‌కు ఐదు రోజులు సెలవులు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు ఐదు రోజులపాటు సెలవులు ప్రకటించారు. బుధ గురువారాల్లో శివరాత్రి పండగ సందర్భంగా శుక్రవారం అమావాస్య సందర్భంగా శని ఆదివారాలు సాధారణ సెలవులని జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో మంగళవారం పత్తి ధర 7100 పలికింది. మార్కెట్కు 13 వాహనాలలో 77 క్వింటల పత్తిని రైతులు విక్రయానికి తీసుకువచ్చారు నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన వ్యాపారులు గరిష్ట ధర 7100 మోడల్ ద్వారా 7050 కనిష్ట ధర 6,800 రూపాయలతో కొనుగోలు చేశారు సంచుల్లో పత్తికి గరిష్టదర 6200 చెల్లించారు. తిరిగి సోమవారం మార్కెట్ ప్రారంభం అవుతుందని మార్కెట్ చైర్ పర్సన్ తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మద్దతుగా ప్రచారం

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్,అదిలాబాద్,నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా గుండ్లపల్లి స్టేజి వద్ద ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని జాగీర్ శ్రీనివాస్ గౌడ్ ప్రచారం నిర్వహించారు. బీసీ నినాదంతో ముందుకు వెళుతున్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రవర్ణాల సోదరులకు కలుపుకొని పోయే వ్యక్తి ప్రసన్న హరికృష్ణ నిరుద్యోగ సమస్యపై ప్రైవేటు ఉద్యోగుల తరపున విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు స్థాపించి ఎందరినో తీర్థ దిద్దిన మహోన్నత వ్యక్తి ప్రసన్న ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులకు కోసం జాబ్ మేళాలు నిర్వహించారు. అలాగే నిరుపేద కుటుంబాలకు పిల్లలకు చదువుకునే అవకాశం కల్పించిన ప్రసన్న హరికృష్ణకు మూడో నెంబర్ మీద మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఆయన వెంట సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు నేలపట్ల శంకర్ గౌడ్,పట్టుభద్రులు సుధాకర్ తదితరులు ఉన్నారు.

# భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం

- కేంద్రాల నిర్వహణకు మరిన్ని సౌకర్యాలు
- విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా
- దివ్యాంగుల పునరావాస కేంద్రం పరిశీలన
- అంధుల ఆశ్రమ పాఠశాల సందర్శన



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ చిన్నారుల్లో మనోవికాసం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవితా కేంద్రాలలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా అన్నారు. మానకొండూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మంగళవారం సందర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో, భవిత కేంద్రంలోని సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. భవితా కేంద్రాల నిర్వహణకు కావలసిన అవసరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి దివ్యంగా విద్యార్థులతో ముచ్చటించారు. టీచింగ్ మెటీరియల్ ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో గల రాష్ట్రంలోని అన్ని భవిత కేంద్రాల్లో ఒకే టైం టేబుల్, సిలబస్ ను నిర్ణయించి అమలు చేస్తామని అన్నారు. భవితా కేంద్రంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రత్యేక డైరీని నిర్వహించాలన్నారు. అవసరమైన టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ సమకూరుస్తామని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున భవిత కేంద్రాల్లో రెయిలింగ్‌తో కూడిన ర్యాంపులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి భవితా కేంద్రంలో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన కేంద్రంలో స్పీచ్ థెరపిస్టుని నియమించుకోవాలని, అవసరమైన సౌకర్యాలను సమకూర్చు కోవాలని తెలిపారు. భవిత కేంద్రం పరిధిలోని వి.వోలు సందర్శించి సేవలను పరిశీలించాలని అన్నారు. అన్ని భవిత కేంద్రాలకు రంగులు వేయించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. అవసరమైన చోట స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను నియమించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





**దివ్యాంగుల పునరావాస కేంద్రం పరిశీలన**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలాసపతి తో కలిసి సందర్శించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఏయే కారణాలవల్ల పిల్లలను పునరావాస కేంద్రానికి పంపిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది బోధిస్తున్న అంశాలను, ఫీల్డ్ సిబ్బంది తీసుకుంటున్న చర్యలను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం దిశగా ముందుకు సాగాలి

**- ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా**

కరీంనగర్ లోని మల్కాపూర్ రోడ్‌లో గల ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సందర్శించారు. పాఠశాలలోని కంప్యూటర్ గదిని, తరగతి గదులు, విద్యార్థుల హాస్టల్ సముదాయం, డైనింగ్ హాల్ పరిశీలించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఆత్మవిశ్వాసం ముందు వైకల్యం అడ్డురాదని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన తబలా వాయిద్యం పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, విద్యాధికారి జనార్ధన్, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు.

- 200 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు
- పోలింగ్ కేంద్రాల వద్ద బిఎన్ఎస్ 163 అమలు
- పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతవరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం సిరిసిల్ల, తంగలపల్లి, చందుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రత చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా 200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఏర్పాటు చేసిన 41 పోలింగ్ కేంద్రాలో 23,347 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని వెల్లడించారు. పోలింగ్ పక్రియ మొదలు నుండి పూర్తి అయ్యేవరకు పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బి.ఎన్.ఎస్ 163 యాక్ట్ అమలులో ఉంటుందని, 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎస్పీ వెల్లడించారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,రూరల్ సి.ఐ మొగిలి, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

# ఆస్తి ముందు.... బంధుత్వాలు బలాదూర్...!

- దోపిడికి సూత్రధారులు కొడుకు, కోడలే...
- కొడుకు ఇంట్లోనే దోపిడికి స్కెచ్
- 70 తులాల బంగారం.... ఐదు లక్షల నగదు స్వాధీనం
- ఐదుగురు అరెస్టు...
- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ

**సూర్య, హుజురాబాద్**

మానవ సంబంధాలు... మంటగలిచాయనడానికి ఇదొక నిదర్శనం.... ఆస్తి ముందు తండ్రి, తల్లి, చెల్లి అనే మాటకు విలువ లేదు... బంధుత్వాలు బలాదూర్ అంటూ.... డబ్బుకే ప్రాధాన్యత ఇస్తూ కన్న తండ్రి, తల్లి, చెల్లి డబ్బు, బంగారం కాజేయడానికి కొడుకు, కోడలే ప్రధాన పాత్ర వహిస్తూ సూత్రధారులుగా మారిన సంఘటన సభ్యసమాజం తలదించుకునే మాదిరిగా ఉంది. డబ్బు, బంగారం కోసం కన్న తల్లిదండ్రులతో పాటు సోదరి పై కూడా దాడి చేయడానికి, అవసరమైతే హత్య చేయడానికి వెనుకాడని ఆ ఇద్దరి మనస్తత్వాలను ప్రజలు ఈసడించుకుంటున్నారు. తల్లి పై దాడి చేయించి ఆపై తండ్రిపై కత్తితో దాడి చేయించి చెల్లి డబ్బులు, బంగారాన్ని దోచుకున్న ఆ పుత్రరత్నం, ఉత్తమ కోడలు వ్యవహారాన్ని చూసి అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. హుజురాబాద్ తో పాటు రాష్ట్రంలోనే సంచలనంగా మారిన దోపిడి దొంగతనం పోలీసులు 24 గంటల్లోనే అసలు దొంగలను పట్టుకొని రికార్డు సృష్టించారు.



**కొడుకు, కోడలుతో పాటు.... పాత్రధారులు అరెస్టు....**

హుజురాబాద్ పట్టణంలోని ప్రతాప వాడలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన భారీ దోపిడీలో సూత్రధారులైన ప్రతాప రాఘవరెడ్డి కొడుకు ప్రతాప నాగరాజు, కోడలు శాలిని తో పాటు అతని హెూటల్ లో పని చేస్తున్న అమీర్, స్టేషన్ ఘణపూర్ మండల%శీ% మల్కాపూర్ కు చెందిన సమీర్, హుస్నాబాద్ కందువానిపల్లికి చెందిన కృష్ణ లను మంగళవారం అరెస్టు చేసినట్లు హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ తెలిపారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... ప్రతాపవాడకు చెందిన ప్రతాప రాఘవరెడ్డి తన ఇంట్లో ఆదివారం రాత్రి దొంగతనం జరిగిందని ముగ్గురు దొంగలు వచ్చి తనపై, భార్యపై, కూతురుపై దాడి చేసి 70 తులాల బంగారం, ఏడు లక్షల నగదు పట్టుకెళ్లారని ఫిర్యాదు చేశారని అన్నారు. హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్ఐ యూనస్ ఆలీలు, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ పోలీసుల సహాయంతో కేసును 24 గంటల్లో ఛేదించి అరెస్టు చూపినట్లు ఆయన తెలిపారు. దొంగతనానికి పాల్పడిన ముగ్గురు కేసి క్యాంపు వద్ద దొరకడంతో వారిని పట్టుకుని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. రాఘవరెడ్డి కుమారుడైన ప్రతాప నాగరాజు వివిధ కారణాలతో 1.80 కోట్ల రూపాయలు అప్పులు చేశాడు. దీంతో తన అప్పులు తీర్చుకోవడానికి తన సోదరి మానస, తండ్రుల వద్ద ఉన్న బంగారం, డబ్బులు కాజేయడానికి కోడలు శాలిని తన హెూటల్లో పని చేస్తున్న అమీర్ సహాయం కోరింది.



అమీర్ మల్కాపూర్ కు చెందిన సమీర్ ను సంప్రదించాడు. దీంతో సమీర్ కరీంనగర్ కు చెందిన మున్నా, హుస్నాబాద్ కు చెందిన కృష్ణలతో కలిసి పథకం పన్నారు. ఈ డబ్బులు దొంగిలించడానికి నాగరాజు, శాలిని మిగతా వారు కలిసి మూడుసార్లు ప్రయత్నం చేసినప్పటికి అది ఫలించలేదు. కాగా ఆదివారం రాత్రి నాగరాజు వీరందరిని తన ఇంటికి పిలిపించుకొని మద్యం సేవించి తల్లిని ఇంట్లో నుండి బయటకు తీసుకొని రావడానికి ట్యాంక్ స్విచ్ తానే వేశాడు. ట్యాంక్ నుండి నీరు ఓవర్ ఫ్లో బయటకు రావడంతో తల్లి వస్తున్న విషయాన్ని గమనించి ముగ్గురు పథకం ప్రకారం దాడి చేసి, గాయపరిచి ఆ డబ్బులు, బంగారాన్ని దాచిపెట్టారు. ఏమీ తెలియనట్లే తెల్లవారి సంఘటనలో గాయపడ్డ తల్లిదండ్రులను ఆసుపత్రిలో చికిత్స చేయించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా డాగ్ స్క్వాడ్ అక్కడున్న వస్తువులను పరిశీలించి హుజురాబాద్ పట్టణ శివారు వరకు వెళ్లడంతో ఆ ప్రాంతంలో వారికి ఒక క్లూ లభించింది. పోలీసులు దోపిడి జరిగిన ఇంట్లో వెతుకుతుండగా దొంగతనానికి పాల్పడ్డ సమీర్ బ్రాస్ లెట్ వారింట్లో పడిపోయింది. బ్రాస్ లెట్ ఆధారంగా పోలీసులు విచారణ జరుపగా మెడికల్ షాప్ లో గ్లౌజెస్ కొంటున్న వ్యక్తుల సిసి ఫుటేజ్ లభించడంతో నిర్ధారణ చేసుకున్నా అనంతరం విచారించగా తాము ఈ పని చేశామని కొడుకు, కోడలు ఒప్పుకున్నారు. కాగా ఈ సంఘటనలో పాల్గొన్న మున్నా ఆచూకీ లభించలేదని ఆయన తెలిపారు. 24 గంటల్లో సంచలనం సృష్టించిన దోపిడిని చేదించిన హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్ఐ యూనిస్ అలీ, సిసిఎస్ సిబ్బంది, సురేందర్, సాయి, అవినాష్, ప్రదీప్, సంతోష్ లను అభినందించారు.

# పూడూరు సహకార సంఘంను సందర్శించిన నా బార్డు అధికారుల

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు వ్యవసాయ సహకార సంఘం ను మంగళవారం నాబార్డు అధికారులు సందర్శి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలను అందించాలని వ్యవసాయ సహకార సంఘం లొ యువ రైతు లను సభ్యులుగా చేర్చుకొని ప్రోత్సహించాలని సంఘ సభ్యులలొ పేదింటి ఆడపిల్లల పెళ్ళిలకు సంఘం తరపున సహాయం చేయాలని రైతులకు అనుసంధానం అయిన ఫర్టీలైజర్ మిని రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవాలని ఇలాంటివి రైతు లకు ఉపయోగ పడుతాయి రైతులకు అండగా ఉండాలని నాబార్డు అధికారులు జిల్లా అభివృద్ధి అధికారి దిలీప్ చేంద్ర, ముంబాయి నాబార్డు అధికారి హరిహారన్ లు పూడూరు సింగిల్ విండో చైర్మన్ తో పాటు డైరెక్టర్లకు సూచించారు. నాన్ క్రెడిట్ బిజినెస్ చేయటకు ఉన్న అవకాశాలను పరిశలించి సంఘ రైతుల అవసరాలకు అనుగుణంగా ఆర్థిక వనరులను నాబార్డ్ వారి సహకారముతో అభివృద్ధి చేయుటకు చర్చించారు. ఈ సందర్భంగా పూడూరు సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్ రెడ్డి తో పాటు డైరెక్టర్లను అభినందించారు. భారత దేశంలో ముప్పై (30) సహకార సంఘాలను ఎంపిక చేశారు దీంట్లో రాజస్థాన్ రాష్ట్రంలో పది (10) సంఘాలను ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పది (10) సంఘాలు తెలంగాణ రాష్ట్రం లొ పది సంఘాలు ఎంపికయ్యాయి. వరంగల్ డీసీసీబీ పరిదిలో నాలుగు (4) సంఘాలు కరీంనగర్ డీసీసీబీ పరిదిలో ఆరు (6) సంఘాలు ఎంపిక కావడం జరిగింది దీంట్లో పూడూరు వ్యవసాయ సహకార సంఘం ఎంపిక కావడం తో సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు సంఘం సభ్యులు అధికారులు రైతులు సహకరించడం తోటి ప్రతి ఒక్కరం కలిసి కట్టుగా ఉండి అంకితభావంతో పని చేయటం వల్లనే సాధ్యం అయ్యింది భవిష్యత్ లో కూడా రైతులు డైరెక్టర్లు అధికారుల సహకారం తో మరింత అభివృద్ధి ని రైతులకు అందిస్తూ రైతులకు సేవ చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రమేష్,ఏజీఎం మహేష్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మల్లేశం, డైరెక్టర్లు గోగూరి నాగభూషణ్ రెడ్డి, కడారి మల్లేశం, కంబల్ల ఐలయ్య, బండ నరసింహారెడ్డి,వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాకు బ్రతకాలని లేదు అమ్మానాన్న నన్ను క్షమించండి నేటితో నా కథ ముగిసింది

## - ఓ యువకుడు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య

**సూర్య కోనరావుపేట (01)జీ**



నాకు బ్రతకాలని లేదు అమ్మానాన్నా నన్ను క్షమించండి.నేను వెళ్తున్నా..నేటితో నా కథ ముగిసింది. నా చావుకు ఎవరు బాధ్యులు కాదు. బై.. బై.. "అంటూ ఓ యువకుడు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కంటనీరు పెట్టిస్తుంది.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన పొట్ల రాకేష్ (19)అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గ్రామానికి చెందిన పొట్ల మంజుల,బాలమల్లు దంపతుల పెద్ద కుమారుడు రాకేష్ ను ఉన్నత చదువులు చదివించేందుకు హైదారాబాద్ లోని ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం లో చేర్పించారు.వారు స్థానికంగా వ్యవసాయ పనులు చేసుకుంటూ కష్టపడుతున్న నేపథ్యంలో ఒక్కసారిగా కొడుకు మృతి వార్తను విని ఆ తల్లితండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్న తీరును పలువురిని కంటనీరు పెట్టిస్తుంది.అయితే మూడు రోజుల క్రితం రాకేష్ ఇంటికి ఫోన్ చేసి నాకు చదవాలనిపిస్తలేదని చెప్పగా,ఇంటికి రా ఏదో పనిచేసుకొని బతకొచ్చు అని రాకేష్ ను ఇంటికి రమ్మన్నారు.శనివారం రాకేష్ హైదారాబాద్ నుండి లగేజీ సర్దుకొని బయలుదేరి సిరిసిల్ల వరకు వచ్చి ధర్మారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కు బ్యాగ్ ఇంటి వద్ద ఇమ్మని చెప్పి వెళ్ళాడు.పేరెంట్స్ ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో సిరిసిల్ల పోలీస్ స్టేషన్ లో రాకేష్ అదృష్యమయ్యాడని పిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం హైదారాబాద్ లోని కాచిగూడ రైల్వే ట్రాక్ పై పడి రాకేష్ ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే పోలీసులు తల్లితండ్రులకు సమాచారం అందించారు.దీంతో చేతికంది వచ్చిన కొడుకు మృతి చెందాడన్న వార్త విని తల్లి దండ్రులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.తల్లితండ్రులు,బంధువులు రాకేష్ మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు హైదరాబాద్ తరలి వెళ్లారు. రాకేష్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

# మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి గెలిపించండి

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**సూర్య- కోరుట్ల**



ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణములోని రామకృష్ణ డిగ్రీ కాలేజ్, కోరుట్ల బార్ అసోసియేషన్ ,సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో పలువురు పట్టబద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్నూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ,ఆడెపు మధు, జిందం లక్ష్మీనారాయణ, సిపిఐ నాయకులు చెన్న విశ్వనాథం, కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు, కార్యకర్తలు రామకృష్ణ డిగ్రీ కళాశాల పట్టబద్రులు, కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు, తన్నీరు శ్రీనివాస్ రావు ,మచ్చ రమణ మూర్తి, గొనె రాజేష్ ఖన్నా, కస్తూరి రమేష్, ఎంబేరి సత్యనారాయణ ,జక్కుల ప్రసాద్ , శ్రీ ప్రభాకర్ గ్రంథాలయంలో పలువురు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ స్త్రినిది కార్యక్రమాలు పూర్తి చేయాలి

## జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్




**సూర్య జగిత్యాల**

గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న సెర్ప్ కార్యక్రమాలు,స్త్రినిది కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాలు ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఎపియం ల పర్యవేక్షణలో సి.సి.లు,స్త్రినిది అసిస్టెంట్ మేనేజర్లు పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. మంగళవారం జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సెర్ప్ సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. స్త్రినిది జోనల్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ స్త్రీనిధి కి సంబంధించి మహిళలు ఏర్పాటు చేసుకున్న బ్యాంక్ అని,ప్రయివేట్ ఫైనాన్స్ పట్ల, అధిక వడ్డీ బారిన పడకుండా ఉండడానికి ఏర్పాటు చేసిన సంస్థ స్త్రినిది అని, కాబట్టి అవసరాలకు ఎప్పుడైనా లోను పొందే అవకాశం ఉంటుందని అలాగే ఎలాంటి బకాయిలు లేకుండా చూడాలని అన్నారు. ఇంకా బ్యాంక్ లింకేజీ,లోకోస్ యాప్,అజ్విక ఎంట్రీ,మార్కెటింగ్,డైరీ,అడిటింగ్ తదితర అంశాల గురించి సమీక్ష చేయడం జరిగింది. జిల్లా డి.పి.యం.లు మానిక్ రెడ్డి, విజయ భారతి,వెంకటేష్, మల్లేశం,స్త్రినిది రీజినల్ మేనేజర్ రాం నారాయణ లతో పాటు అన్ని మండలాల ఎపియం లు,సి.సి.లు,స్త్రినిది అసిస్టెంట్ మేనేజర్లు తదితరులు హాజరయ్యారు.

# మండల పరిధిలో 163 సెక్షన్,144 సెక్షన్ అమలు

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈనెల 27 తారీకు రోజున ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ఉన్నందున బోయిన్పల్లి మండల పరిధిలో 163సెక్షన్ (144 సెక్షన్) అమల్లోకి వచ్చింది కావున మండలంలో ఇద్దరు కంటే ఎక్కువ గుమి కూడి ఉండరాదని ఎలాంటి గొడవలు చేసుకోకూడదని ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు తమ వెంట సెల్ ఫోన్, అగ్గిపెట్టెలు, లైటర్స్, ఇంకు పెన్నులు, ఇంకు బాటిల్స్,వాటర్ బాటిల్స్ తీసుకురావద్దని బోయిన్ప ల్లి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ చుట్టుపక్కల కూడా 163 సెక్షన్ (144 సెక్ష న్) అమలులో ఉంటుందని ఎక్కువ గుమి కూడి ఉండరాదని ఎస్ఐ పృథ్వీదర్ గౌడ్ తేలిపినారు.

# ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

**సూర్య చందుర్తి.**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మార్చిలో జరిగే పరీక్షల్లో చక్కటి ప్రతిభ కనబరిచి కళాశాలకి పేరు తీసుకురావాలని ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని వాటిని మండల కేంద్రంలోని విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు గత సంవత్సరం ఉత్తీర్ణత ప్రతిభ సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు, విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# జోగాపూర్ 'వాగ్దేవి' లో వేదమంత్రాలతో మహాశివలింగార్చన

**సూర్య చందుర్తి.**



చందుర్తి మండలం జోగపూర్ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహాశివలింగార్చన కార్యక్రమాన్ని కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహా లింగార్చన కార్యక్రమం మొదట దీపారాధన, కలుశ గణాధిపతి పూజ, అనంతరం రుద్రాభిషేకం ఘనంగా కరస్పాండెంట్ తానే అర్చకుడై విద్యార్థులతో నిర్వహించాడు. పిల్లలందరూ శివనామస్మరణ తన్మయత్వంతో పూజను తిలకించారు. విద్యార్థిని విద్యార్థులు లింగాష్టకం మరియు శివ పంచాక్షరి స్తోత్రం పఠించారు. కరెస్పాండెంట్ సద్గుణ చారి మాట్లాడుతూ... పిల్లలు చిన్నప్పటినుండి ఆధ్యాత్మిక భావం కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయి లో ఉండాలని పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్ మనవడు షాజన్ పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. జబ్బర్ ఖాన్ కూతురు మెహవీన్- తఫజుల్ నవాజ్ కుమారుడు సాజన్ పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి కరీంనగర్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై కేక్ కట్ చేసి షాజన్ కు తినిపించి చిన్నారిని దీవించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఎంఏ.జమీల్, సుహేల్, అజ్మల్, అఖిల్, షకీల్, వకీల్, అబ్దుల్ అజీజ్, సర్వర్ ఖాన్, షాబాజ్ ఖాన్, అనీష్, మాస్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సిలింగ్

**సూర్య జగిత్యాల అర్బన్**

కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు ,కూతుర్లకు,వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయ డంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని వివిధ మండలాలకు చెంది న ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయో వృద్ధుల చట్టం పై అవగాహన కల్పించి, తల్లిదం డ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యు నల్ అధికారి అయిన ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని, మాయ మాటలతో, బెదిరిం



పులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉం దని కౌన్సిలింగ్ చేశారు. జిల్లా కేంద్రానికి చెంది న ర్యాకల చంద్రయ్య, లక్ష్మి అనే వృద్ధ తల్లిదండ్రులను ఆమె పెద్ద కుమారుడు,పెద్ద కోడలు, చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని,కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో నివ సిస్తున్న వృద్ధ తల్లిదండ్రులు కొణ తాల రంగ య్య,కనకమ్మ లను జగిత్యాల లోనే వివిధ వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు కుమా రులు,కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని, జిల్లా కేంద్రానికే చెందిన పురం శెట్టి గోపాల్, వనజ లను వారి ఇద్దరు కూతుళ్లకు సమానంగా ఆస్తులు పంచి ఇచ్చిన ప్పటికీ పోషించడం లేదనే కారణంగా వృద్ధ తల్లిదం డ్రులు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతిని ధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం, పి.సి.హన్మంత్ రెడ్డి, బైరి రాధ, కరుణ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు, కోడళ్లకు, కూతుర్లకు మంగళవారం కౌన్సెలింగ్ ఇవ్వడం తో వారు ఆ తల్లిదండ్రులను పోషి స్తామని, లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యు నల్ చైర్మన్ అయిన ఆర్డీవోకు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని స్టాంపు పేపర్ పై ఒప్పంద పత్రం రాసిచ్చారు.

## మాజీ సింగరేణి డైరెక్టర్(పా)కి గణ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ భూపాలపల్లి డివిజన్ లో ఏర్పాటు చేసిన సమా వేశంలో మాజీ డైరెక్టర్(పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి దంపతులను అధికారులు ఘనంగా పూలమాల లతో సత్కరించి శాలువాలతో సన్మా నించారు. అదే విధంగా ఈ నెల పదవీ విరమణ పొందుతున్న మార్కెటింగ్ జీఎం డి.రవి ప్రసాద్ ను పూలమాలలతో సత్కరించి శాలువాలతో సన్మానించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జీఎం అల్లి రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్(డిజిఎం) కావూరి మారుతి పాల్గొన్నారు.

## గుడుంబా సావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని ధర్మానాయక్ తండ రంగ పేట గ్రామాల్లో మంగళవారం ధర్మపురి ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ధర్మాన్ని తండాలో 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపా రు. అలాగే రెండు లీటర్ల నాట్ సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై జమీల్, సిబ్బంది జలపతి ,శివ ,గంగాధర్ పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**-కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపిపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజా ర్టీతో గెలిపించాలని కాల్వ శ్రీరాం పూర్ మాజీ ఎంపిపీ గోపగోని సారయ్య గౌడ్ పట్టభద్రులను కోరా రు. మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి కునారం, పెద్దరా తుపల్లి, వెన్నంపల్లి, పెగడపల్లి తదితర గ్రామాల్లో ఈ నెల 27 న జరగబో యే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపిం చాలని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యాసంస్థల చైర్మన్ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ బ్యాలెట్ నమూనా లో రెండవ నెంబర్లో ఉన్న నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. అలాగే తెలం గాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు, ప్రైవేట్ కంపెనీల పెట్టుబడులు రావాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య,మాజి సర్పంచ్ లు డొంకెన మొగిలి, పనాస మల్లయ్య, ఓరుగంటి కొమురయ్య, శ్రీపతి మొగిల య్య గౌడ్, మాజి ఎంపీటీసీ సాధనవేన కొమురయ్య, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి టీం సభ్యుడు



గోపగోని మల్లేష్ గౌడ్,పోల్సాని సునీల్ రావు, ఆషా డపు సారయ్య, కలవేన రమేష్, శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొట్టభద్రులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పెగడపల్లి గ్రామంలోని విశ్వేశ్వ రాలయంలో మహాశివరాత్రి పురస్క రించుకొని ఆలయంలో శివ కళ్యా ణం నిర్వహించారు.శివ కళ్యా ణం సందర్భంగా ఆలయాన్ని సుంద రంగా అలంకరించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్,రాపాక కిరణ్ నీరజ దంపతులు స్వామి వార్లకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా శివ కళ్యాణా న్ని నిర్వహించారు. మూడు గంటల పాటు కళ్యాణ వేడుక నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని వీక్షించారు. ఉత్సవ మూర్తులను మాజి ఎంపిపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజ కొమురయ్య తో పాటు పలువురు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు భద్రయ్య,భవాని, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ,మహిళలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల్లో అంతర్లీనమై ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి

- **పాఠశాల స్థాయి నుండే ప్రయోగాలు చేసేలా చూడాల్సింది ఉపాధ్యాయులే**
- **పల్లవి మోడల్ స్కూల్ ముందస్తు జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలలో**
- **జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్ప థం,పరిశీలనాత్మక దృష్టిని పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి బి.రవి నందన్ రావు అన్నారు. మండలంలోని నిమ్మనపల్లి పల్లవి మోడల్ స్కూల్ లో జాతీయ వైజ్ఞానిక దినోత్సవంను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ముందస్తు వైజ్ఞానిక ప్రదర్శనను డి.ఎస్.ఓ పారంభించి ప్రసంగించారు. సృజనాత్మకమైన,వినూత్న, సమాజహిత ఆవిష్కరణల పట్ల విద్యార్థులలో ఆలోచ నలు రేకెత్తించే అనువైన వాతావరణంను ఏర్పాటుచేయడంతో పాటు ప్రశ్నల అడిగే విధంగా వారిని ప్రోత్సాహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి మాట్లాడుతూ ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శ నల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున నాణ్యమైన ప్రాజెక్టులు, నమూనాలతో పాల్గొ ని రాణించాలని సూచించారు. జిల్లా,రాష్ట్ర స్థాయి ప్రదర్శనలలో ప్రతిభ చూపాలంటే మొదట పాఠశాల స్థాయిలో భయం, బెరుకు లేకుండా పాల్గొని విజేతలుగా రాణించాలన్నారు. పాఠశాల ప్రదానో పాధ్యాయురాలు వాణి, ఉపాధ్యాయులు వేదశ్రీ,స్వేత, సరిత,హారిక,శారద, సంతోష్,ప్రశాంత్, అన్వ ర్, పెద్ద ఎత్తున తల్లిదండ్రులు ఈ ప్రదర్శనను తిలకించారు. అంతకు ముందు పాఠశాలలోని అన్నీ తరగతుల విద్యార్థులు



భౌతిక, రసాయన, జీవ, గణిత, సాంఘిక శాస్త్రంల ప్రధాన ఇతివృ త్తాలతో తరగతుల వారీగా ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నదన్నారు.

## ఐమాక్స్ ఉచిత వైద్య శిబిరం

**సూర్య కోరుట్ల రూరల్**




నౌనిహల్ హై స్కూల్ అబ్దుల్ రహీం ప్రిన్సిపాల్ సహాయ సహకారాల తో సంకీస రాజేశ్వర్ ఈ ప్రజ్వాల్ బెంగళూర్ వారి విలేజ్ లెవెల్ సహకారంతో మెడకవర్ మరియు ఐ మ్యాక్స్ వారి బెస్ట్ కేర్ హెల్త్ కార్డులు వారి పూర్తి సహాయ సహకారాలతో ఉచిత మెడికల్ క్యాంప్‌లను నిర్వహించి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని వైద్యులు సిరి, రాజేశ్వర్ సూచించారు. కోరుట్ల మండలం లోని అన్ని గ్రామంలో ఈ విధంగా క్యాంప్‌లు రెగ్యులర్‌గా ఉచిత వైద్య కాపులను నిర్వహిస్తామని ప్రజలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధం గా ఈ ప్రజ్వ ల్ మరియు బెస్ట్ కేర్ కృషి చేస్తుంది అని తెలిపారు మరియు ఇందుకు గాను ప్రతి ఒక్కరూ సహకరించాలి అని కోరారు, ఈ క్యాంప్ నౌ నిహాళ్ హై స్కూల్‌లో నిర్వహించి నందుకు స్కూల్ ప్రిన్సపాల్ ఎంతో ఆనం దం వ్యక్తము పర్చుతూ తమవంతు కృషి చేస్తుంది అని తెలిపారు జగిత్యాల జిల్లా విద్యార్థులు మరియు ప్రజలు ఈ హెల్త్ కార్డుల నిమిత్తము 8143911437 పూర్తి సమాచారం కొరకు సంప్రదించాల్సిందిగా కోరారు.

## సెర్ప్ స్త్రినిది కార్యక్రమాలు పూర్తి చేయాలి

**- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్**

**సూర్య జగిత్యాల**




గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న సెర్ప్ కార్యక్రమాలు,స్త్రినిది కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాలు ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న ఒదున ఎపియం ల పర్యవేక్షణలో సి.సి.లు,స్త్రినిది అసిస్టెంట్ మేనేజర్లు పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. మంగళవారం జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సెర్ప్ సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. స్త్రినిది జోనల్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ స్త్రీనిధి కి సంబంధించి మహిళలు ఏర్పాటు చేసుకున్న బ్యాంక్ అని, ప్రయివేట్ ఫైనాన్స్ పట్ల, అధిక వడ్డీ బారిన పడకుండా ఉండడానికి ఏర్పాటు చేసిన సంస్థ స్త్రినిది అని, కాబట్టి అవసరాలకు ఎప్పుడైనాలోను పొందే అవకాశం ఉంటుం దని అలాగే ఎలాంటి బకాయిలు లేకుండా చూడా లని అన్నారు.ఇంకా బ్యాంక్ లింకేజీ, లోకోస్ యాప్,అజ్వీక ఎంట్రీ,మార్కెటింగ్,డైరీ,అడిటింగ్ తదితర అంశాల గురించి సమీక్ష చేయడం జరిగింది. జిల్లా డి.పి.యం.లు మానిక్ రెడ్డి, విజయ భారతి,వెంకటేష్, మల్లేశం,స్త్రినిది రీజినల్ మేనేజర్ రాం నారా యణలతో పాటు అన్ని మండలాల ఎపియం లు,సి.సి.లు,స్త్రినిది అసిస్టెంట్ మేనేజర్లు తదితరులు హాజరయ్యారు.



### ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా

## బిజెపి సీనియర్ నేతల ప్రచారం

**సూర్య జగిత్యాల**



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి మద్దతుగా జగిత్యాల బిజెపి సీనియర్ నేతలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. పట్టణ ంలోని పలు ఆసుపత్రులలో డాక్టర్లను కలిసి బిజెపి అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి, జాతీయ వాదా న్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యు లు డాక్టర్ రాచకొండ శ్రీనివాస్, డాక్టర్ నాగరత్న, డాక్టర్ మోర సుమన్, డాక్టర్ ఎన్నాకుల రాము, డాక్టర్ సంజీవరెడ్డి, డాక్టర్ మహేంద్ర నాథ్, బిజెపి సీని యర్ నాయకులు రాజు, సీపెల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్, ఆంకార్ సుధాకర్, కిషోర్ సింగ్, ఎద్మల వెంకట్రాజం, ఎర్ర శ్రీను, మల్లికార్జున్, గంద్ర ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను అణగదొక్కుతున్న కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

**- న్యాయమైన ఓటుతో మార్పుకు మద్దతివ్వాలి - ఓటును అమ్ముకోవద్దు, నమ్మకాన్ని గెలిపించండి**

**- స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీలను అణగదొక్కుతున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని, కరీంనగర్-నిజామాబాద్-అదిలాబాద్-మెదక్ ఉమ్మడి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగినట్లు డాక్టర్ బండారి రాజ్ కుమార్ ప్రకటించారు. మంగళవారం నగరంలోని వైద్య వీధిలో హెరిటల్ రాగలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక సేవే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన డాక్టర్ రాజ్ కుమార్, కరోనా మహమ్మారి కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్యసేవలు అందించానని గుర్తుచేశారు. తన సేవలను గుర్తించిన వైద్య వర్గాలు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా ఎంపికకు తనను సిఫార్సు చేశాయని వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పట్టభద్రులు, నిరుద్యోగ యువతకు ఎన్నో



హామీలు ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక మాట తప్పిందని ఆయన విమర్శించారు. ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాలు కూడా ఇవ్వలేని స్థితికి చేరి, పైగా పదవీ విరమణ వయసు పెంచే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ఇప్పటికే యూనివర్సిటీల్లో బోధనా సిబ్బందికి పదవీ విరమణ వయస్సు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం అభ్యంతరకరమన్నారు. పట భద్రుల హక్కుల కోసం పోరాడే నా తరహా సామాన్యునికి మద్దతుగా నిలవాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. బీసీ వర్గాలు, మున్నూరు కాపు కుల సంఘం, వైద్య వర్గాలు, అనుబంధ రంగాలకు చెందిన ఉద్యోగులు తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని తెలిపారు. ప్రజాస్వామ్యం అంటే డబ్బు, కులం, మతం, బంధుత్వాలకు అతీతంగా నిక్కమైన మార్పుకు నాంది పలికేలా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ సతీమణి డాక్టర్ సాయి కృష్ణ ప్రియా మాట్లాడుతూ, పట్టభద్రులు ఆలోచించి ఓటు వేరలన్నారు. ఓటును అమ్ముకోవద్దు. సమాజ సేవే ధ్యేయంగా పనిచేస్తున్న డాక్టర్ బండారి రాజ్ కుమార్ను మొదటి ప్రాధాన్యత ఓటుగా గెలిపించి, నైతిక విలువలకు పట్టం కట్టాలని కోరారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 37 కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి సామాన్యుల గొంతుకగా నిలిచే వ్యక్తికి అండగా నిలబడాలని పట్టభద్రులకు డాక్టర్ బండారి రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తరా చేయరా!

**- మాజీ మంత్రి కొప్పుల**

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని రోళ్ల వాగు ప్రాజెక్టును బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత గారితో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రోళ్ల వాగు పూర్తి చేస్తారా చేయరా అని జగిత్యాల జిల్లా ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, విప్ ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి 15 నెలలు కావస్తోంది, రోళ్ళవాగు సంబంధించి 95 శాతం పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది, మిగిలిన పని ఒ షెటర్ పెట్టడం మాత్రమే, షెటర్ పెట్టడం వలన ప్రాజెక్టు కింద ఉన్న బీర్ పూర్, ధర్మపురి మండలాల్లో అనేక గ్రామాల్లో పుష్కలంగా నీళ్ళు వచ్చే అవకాశం ఉందని అన్నారు. 15 నెలల్లో ఒక షెటర్ పెట్టడానికి చరవ తీసుకుని



ప్రభుత్వాన్ని మనం చూస్తున్నాం, ఈ ప్రభుత్వం అవగాహన లేని ప్రభుత్వం అన్నారు. రోళ్ళ వాగు సంబంధించి, ఆనాడు అనేక సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ఉండి, జీవన్ రెడ్డి, రత్నాకర్ రావు గారి లాంటి వారు మంత్రులుగా ప్రాతినిధ్యం వహించి కూడా ఆలోచన చేయలేదని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు ఉండే ఫారెస్ట్ క్లియరెన్స్ రావాల్సి ఉండే మీ, ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం దానికి సంబంధించిన ప్రత్యామ్నాయంగా భూములను చూపించాలని అటవీ శాఖకు చెబితే మా ప్రభుత్వం ఉంది కాబట్టి 850 ఎకరాల భూమిని అందించడం జరిగింది. ఈ మధ్య లో గోదావరిలో నీళ్ళు ఎండిపోయి రైతులు పిలిస్తే దమ్మన్న పేట వద్ద పది గ్రామానికి రైతులను కలిసి సంబంధిత మంత్రి మాట్లాడితే నీళ్ళు విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం పని చేస్తం అని మాయ మాటలు చెప్పినా అధికారంలోకి వచ్చింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో మళ్లీ సొసైటీల మీద చెప్పులు పెట్టే రోజులు తెచ్చారని, పోలీస్ స్టేషన్ యురియా పెట్టి అమ్మే పరిస్థితి నెలకొంది అన్నారు. ఈ రోళ్ళ వాగు ప్రాజెక్టు కు షెటర్ పెడితే ఈ రెండు మండలాలకు, గోదావరి నీళ్ళు, అలాగే ఈ ప్రాజెక్టు నుంచి నీళ్లు అందుతాయనే నమ్మకం ఉండేది కానీ ఒక పైపు గోదావరి ఎండిపోవట్టే, ఇటు రోళ్ళ వాగు ప్రాజెక్టు ఎండిపోవట్టే. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి రివ్యూ నిర్వహించి, రోళ్ల వాగు ప్రాజెక్టు పనులను ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, పెద్ద ఎత్తున రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండే వ్యక్తి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

**- పిసిసి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య**

**సూర్య - కథలాపూర్**



విద్యావంతుడు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే వ్యక్తి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ గా భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను పిసిసి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య అభ్యర్థించారు. మంగళ వారం మండలంలోని పోతారం, పోసాని పేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పట్టభద్రులను కాంగ్రెస్ పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కరీంనగర్‌లో అందుబాటులో ఉండే ఆయనను గెలిపిస్తే పేదలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకువస్తారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. పట్టభద్రుల ఆలోచించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సీరియల్ నంబర్ 2 మీద మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచు ఎంజి రెడ్డి, ఎ ఎం సి డైరెక్టర్ పిడుగు జలపతి రెడ్డి, క్యాతం సంజీవ రెడ్డి, మట్టగదపు నర్సయ్య తదితరులు ఉన్నారు.

## బేసిక్ క్యాంపు ఉద్యోగికి ఆర్థిక సాయం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అనారోగ్యంతో బాధపడుతున్న అటవీ శాఖ బేస్ క్యాంప్ ఉద్యోగి లక్ష్మణ్ కు జిల్లాలోని ఆ శాఖ ఉద్యోగులు 55వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. జగిత్యాల జిల్లాలో అటవీ శాఖలో బేస్ క్యాంపు సిబ్బంది గా పనిచేస్తున్న సిహెచ్ లక్ష్మణ్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలిసిన తోటి ఉద్యోగులు, అధికారులు కలిసి ఈ మొత్తాన్ని జమ చేసి లక్ష్మణ్ ఇంటికి వెళ్లి అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంలో సహకరించిన ఫారెస్ట్ రేంజ్ అధికారుల కి బేస్ క్యాంప్ సిబ్బంది ప్రత్యేక. కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా సహాయం అందించిన యూనిట్ సభ్యులకు, బేస్ క్యాంపు సిబ్బందికి, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారులు శ్రీనాథ్, దేవదాస్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు బి.అరుణ్ కుమార్, రవి కుమార్, రవి నాయక్, రమణారెడ్డి, నవీన్, సాయిరాం, రవికుమార్, దేవేందర్, రాజ్ కుమార్,బేస్ క్యాంపు సిబ్బంది, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శిగా బాజన్న

**సూర్య-కోరుట్ల**



బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల డివిజన్ ప్రధాన కార్యదర్శిగా తుపాకుల భాజన్నను మంగళవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మండ బేరి నరేష్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి గా తుపాకుల భాజన్నను నియమిస్తూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు .ఈ నియామకం నేటి నుండి అమల్లోకి వస్తుందని ఈ నియామకంలో బొమ్మల శంకర్ మంచాల శిరీష్ కుమార్, ఆవుల శ్రీకాంత్,మాచర్ల సదానందం ప్రతాప్ బాలి అజయ్, సురేష్,మంచాల, శివ,నరసింహారావు, పెరుమాళ్ళ సత్యనారాయణ గౌడ్, పాతర్ల సత్యం అల్వాల శంకర్,ఓగుల రమేష్, కలాల అనిల్, మహేంద్ర మెలుమూరి మోహన్, పాతర్ల రవి, బొమ్మ రమేష్, వెంకట్ రెడ్డి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాక పాఠశాలను సందర్శించిన ఎం.పి.డి.ఓ

**సూర్య ధర్మారం**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐ. ప్రవీణ్ కుమార్ సందర్శించారు. పాఠశాలకు నూతనంగా మంజూరైనా అదనపు తరగతి గదికి పంచాయితీ రాజ్ డి.యీ రాజమౌళి, ఏ.యీ రాజశేఖర్‌లతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ ను సందర్శించి నిర్వాహకులను అభినందించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను, సానిటేషన్‌ను పరిశీలన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ లు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందిస్తుందని కావున ప్రతీ ఒక్కరూ తమ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, గ్రామ పంచాయితీ సెక్రెటరీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఓసీపీ-2 కార్మికులు

**- లక్ష రూపాయలు అందజేత**

**- స్నేహితుడి కోసం విరాళాలు సేకరణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పనిచేసే కార్మికులు తోటి కార్మికుడి కోసం లక్ష రూపాయలు విరాళం అందచేసి మానవత్వం చాటుకున్నారు. ఓసీపీ-2 ప్రాజెక్ట్ రిలే-ఏలో పనిచేస్తున్న సామల రామచందర్ మనువడు కనుకుంట్ల ఆశ్రిత్‌కు (7 సంవత్సరాలు) బ్లడ్ క్యాన్సర్ ఉండటం వల్ల ప్రస్తుతం హైదరాబాద్ లోని రెయిన్బో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అత్యవసర చికిత్స కోసం రూ. 15 లక్షల వరకు ఖర్చవుతుందని డాక్టర్లు తెలియచేసారు. ఈ విషయం తెలిసిన వెంటనే సామల రామచందర్ తో పనిచేసే మిత్రులు, అధికారులు, ఇతర విభాగాల కార్మికుల సహకారంతో ఒక లక్ష రూపాయలు విరాళాలు సేకరించి వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో మిత్రుల కోసం అందరి ఏకమవడం చాలా మంచి పరిణామమని త్వరగా చికిత్స పొంది బాబు ఆరోగ్యంగా ఇంటికి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకుంటే 8121459376కి ఫోన్ పే చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపాటి శశి కుమార్, ఎం ఆర్ సి రెడ్డి, రామిడ్ల మనోహర్, మద్రి సంతోష్, రాజశేఖర్, జనార్ధన్,రామస్వామి,సదానందం,రవి, శంకర్, రాయమల్లు, అరుణ్ కుమార్, బండ సమ్మయ్య, పిడుగు సురేష్ పాల్గొన్నారు.

## జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులుని కలిసిన డైరెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**




జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌ని మంగళవారం ఢిల్లీ లోని వారి కార్యాలయం నందు సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాన్ని అందజేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.

# నమ్మిన ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ

## - మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**సూర్య, హుజురాబాద్**

ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి, అమలు కానీ హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత నమ్మిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ నట్టేట ముంచిందని మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మధువని గార్డెన్ లో బిజెపి పట్టభద్రులు ఎమ్మెల్సీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదని, బిఆర్ఎస్ ను నమ్మరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రజలు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలన మీద మాట్లాడుతున్న పార్టీ బీజేపీ ఒక్కటేనని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి రేవంత్ రెడ్డికి దమ్ము లేదని, కాంగ్రెస్ పార్టీకి ముఖం లేదని అన్నారు. బాధలుంటాయి, అన్నింటిని దిగమింగుకోవాలని, దిగమింగుకొని అధిగమించిన వాడే ధీరుడని అన్నారు. సమస్య వస్తే పారిపోయేవాడు లీడర్ కాదని, రాజకీయాలు పూలబాట కాదని, ముల్లబాట అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ పాలన చూశారు.కాంగ్రెస్ పాలన చూస్తున్నారు. బిజెపి పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తు



న్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయంతో కొత్త చరిత్రకు నాంది పలకాలని అన్నారు. నాకు వచ్చిన అతి కష్టకాలంలో నాకు అండగా నిలబడ్డది హుజురాబాద్ ప్రాంతమని, కన్నీళ్ళకు కరిగిపోయారో.... మోసపు మాటలకు కరిగిపోయారో అయిపోయిందని, జరిగింది, జరిగిపోయింది, జరిగింది మన మంచికే అనుకోవాలని అన్నారు. అప్పట్లో హుజురాబాద్ పేరు చెప్తే మంచినీళ్ళిచ్చి గౌరవించారని, ఇప్పుడు అట్ల ఎట్లా రాజేందర్ ను ఓడించారని దెప్పిపొడుస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మీ గెలుపు కోసం నేను వచ్చి ప్రచారం చేస్తానని, హుజురాబాద్ ప్రజలు నా మాట వింటారని నమ్మకం నాకు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి ప్రతి ప్రజాప్రతినిధిని గెలిపించుకునే బాధ్యత నాదని, నాట్ పాజిబుల్ అనేది నా డిక్షనరీలో లేదని, నా జీవితంలో హాలిడే అనే పదం లేదని, నా జీవితంలో మధ్యాహ్నం పూట పడుకున్నది లేదని, నా జీవితంలో జ్వరం వచ్చిందని సెలవు తీసుకున్నది లేదని అన్నారు. 365 రోజులు 24 గంటలు మిషన్ లెక్క పని చేసే మనిషిని అని తెలిపారు. నన్ను నడిపిస్తున్నది.... నాశక్తి, నా వయసు కాదు, ప్రజల స్ఫూర్తి అని, ప్రజల అవసరం నన్ను నడిపిస్తుందని అన్నారు. మల్కాజ్ గిరి, హుజురాబాద్ రెండు నావే అని అన్నారు. రేవంత్ రెడ్డి మాటలతోనే గెలిచాడని, ఇప్పుడు చేతలు లేకపోవడంతో ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత బస్సు తప్ప ఏం పని చేశారని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగుల సమస్యలు తీర్చలేదు సరి కదా పెన్షనర్లు తమ డబ్బుల కోసం రోజుల తరబడి ఎదురుచూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన చేతకాక ఇతరులను విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నాడని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు గెలిపించి కొత్త చరిత్రకు నాంది పలకలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగిరి ఖిల్లా రైతుకు బెస్ట్ ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డు-2025

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి బెస్ట్ ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డు-2025 అందుకున్నారు. కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా కు చెందిన రైతు ఎర్రం మల్లారెడ్డి ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్- భారత వ్యవసాయ పరిశోధనా మండలి వారు ప్రధానం చేస్తున్న బెస్ట్ ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డు -2025 కి ఎంపిక కావడం జరిగింది. ఎర్రం మల్లారెడ్డి అనే రైతు కృషి విజ్ఞాన కేంద్రం వారు వ్యవసాయంలో అందిస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరిస్తూ మరియు వివిధ రకాల కొత్త వంగడాలను క్షేత్రస్థాయిలో పండిస్తూ తన తోటి రైతులకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నాడు. తనకు తెలిసిన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర రైతులతో పంచుకుంటూ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం అందిస్తున్న సలహాలను సూచనలను క్షేత్రస్థాయిలో అవలంబిస్తూ ఒక ఆదర్శ రైతుగా పేరు తెచ్చుకున్నాడు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రతి సంవత్సరం నిర్వహించే శాస్త్రీయ సలహా మండలి సమావేశంలో కీలక సభ్యుడిగా ఉంటూ పెద్దపల్లి జిల్లాలో




వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకొస్తూ కొత్త సాంకేతికతను చిన్న మరియు సన్నకారు రైతులకు తీసుకెళ్లి తన వంతు సహాయం చేస్తున్నారు. ఈయనకు 2021 వ సంవత్సరంలో భారత వ్యవసాయ పరిశోధన మండలి వారిచే కృషి కర్షక్ అవార్డు మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారిచే 2024 లో స్టేట్ లెవెల్ బెస్ట్ ఫార్మర్ అవార్డు అందుకోవడం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ శ్రీనివాస్ తెలియజేశారు. వ్యవసాయ రంగంలో ఈయన అవలంబిస్తున్న విధివిధానాలను మరియు తోటి రైతులకు ఇస్తున్న మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని భారత జాతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఈయనను ఇన్నోవేటివ్ ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ గా ఎంపిక చేసిందని తెలిపారు. పెద్దపల్లి రైతుకి జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు రావడం పట్ల కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ అమనగంటి శ్రీనివాస్ మరియు శాస్త్రవేత్తల బృందం రైతుకి అభినందనలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు అందిస్తున్నటువంటి సాంకేతిక సహకారాలను వివరిస్తూ రాబోవు కాలంలో రైతుల యొక్క ఆదాయం రెట్టింపు చేయుటలో పంటలు దిగుబడిని మరియు ఖర్చులు తగ్గించుటలో నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందిస్తామని జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో మరియు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుటకు కృషి విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని అందుకు సహకరించుతున్నటువంటి ఉద్యాన విశ్వవిద్యాలయం మరియు జిల్లా అధికార యంత్రాంగానికి మరియు వ్యవసాయ అనుబంధ రంగాల శాఖలకు కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ అమనగంటి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్, సీనియర్ నాయకులు మచ్చగిరి రాము, మట్ట శంకర్ కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను



ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని సూచించారు. నిరుద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై మండలి సమావేశా ల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారే ప్రశ్నించే గొంతుక గా మారుతారన్న విషయాన్ని విస్మరించవద్దని సూచించారు. బీసీ సంఘాల పేరుతో మద్దతు ప్రకటించడం ఓ డ్రామాగా మారిందన్నారు. అన్ని రాజకీయ పార్టీల్లో బీసీలు ఉన్నారన్నారు. ఎంత మంది బీసీలతో మాట్లాడి ఆ సంఘాలు మద్దతు తెలిపాయని ప్రశ్నించారు. విద్యావంతుల పక్షాన బిజెపి బలపరిచిన అభ్యర్థులు రాజీలేని పోరాటం చేసేందుకు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారన్నారు. అలాంటి బీజేపీ అభ్యర్థులకు విద్యావంతులు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జంగపల్లి అజయ్, వడ్లకొండ తిరుపతి,బర్ల సదయ్య, పెద్దపల్లి శ్యామ్, కొమ్ము శ్రీనివాస్, ఆసం శ్రీనివాస్, మోర ప్రశాంత్, మండల సంతోష్ పాల్గొన్నారు.

# రాచపల్లిలో మెగా టీబీ శిబిరం

**సూర్య, ఇల్లందకుంట**




మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో మంగళవారం నిక్షయ్ శివర్ 100 రోజుల ప్రచారంలో భాగంగా మెగా టీబీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పాత టీబీ పేషెంట్స్, టీబీ పేషంట్లతో సన్నితంగా ఉండే కుటుంబ సభ్యులు, షుగర్ వ్యాధి ఉన్నవాళ్లు, పోషకాహార లోపంతో ఉన్నవాళ్లు, 60 సంవత్సరాల పైబడ్డవాళ్ళు, పొగ తాగే వారు, మద్యపానం సేవించేవారు మొదలగు వారిని స్క్రీనింగ్ చేసి టీబీ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి తెమడ పరీక్షలు నమూనా తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఒకవేళ టీబీ నిర్ధారణ అయితే టీబీకి సంబంధించిన మందులు పూర్తిగా ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటాయన్నారు. ట్రీట్మెంట్ తీసుకుంటున్నప్పుడు పోషకాహారం కోసం ప్రతి నెల ట్రీట్మెంట్ పూర్తయ్యే వరకు వారి బ్యాంకు ఖాతాలో రూ.1000 జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసి దాస్, డాక్టర్ కళ్యాణ్, హిమజ, దేవేందరరెడ్డి టీబీ సూపర్వైజర్, శ్రీనివాస్ సూపర్వైజర్, ఏఎన్ఎం స్వప్న, ఆశాలు పాల్గొన్నారు.

# పేరుకు పోయిన చెత్త...

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌కు వెళ్లే రహదారి వెంట చెత్త కుప్పలు పేరుకుపోయాయి. కోతులు కుక్కలు పందులు, స్వైర విహారం చేస్తున్నాయి. పేరుకు పోయిన చెత్తతో దుర్గంధం వేద జల్లుతోందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం..

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కుటుంబం, దేశాభివృద్ధి కొరకు మహిళా సాధికారత ఎంతో అవసరమని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మహిళా సాధికారత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి ఫిబ్రవరి 28 తేదీ వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని నిర్వహిస్తుందని అన్నారు. కుటుంబం అభివృద్ధి మహిళల చేతిలోనే ఉంటుందని అన్నారు. మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళల చేతిలో సంపద ఉంటేనే పొదుపు అధికంగా ఉంటుందని, ఆర్థిక ప్రగతికి పొదుపు చాలా కీలకమని, ప్రతి ఒక్కరు పొదుపు అలవర్చుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్థిక అక్షరాస్యత ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రచారం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాను ప్రకారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి గెలుపుకు సహకరించాలని నుస్తూలాపూర్ గ్రామంలోని తిమ్మాపూర్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు స్వగృహంలో సుమారు 50 మంది పట్టభద్రుల ఓటర్లను ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని అభ్యర్థించడం జరిగింది. నిరుద్యోగ సమస్యల గురించి విద్యా ఉపాధి పైన మొదలగు అంశాలను మెరుగుపంచడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం శీనన్న యువసేన సభ్యులు, పట్టభద్రులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.